


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 08-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 258 పేజీలు : 8 వెల : 1 రూపాయి

### పేద ప్రజల వైద్య పరిరక్షణకే

# జనౌషధి

- పేదలకు ఖరీదైన వైద్యం అందని ద్రాక్ష
- అందరికీ ప్రధానమంత్రి భారతీయ జనౌషధి ప్రయోజన
- తక్కువ ధరకే మోకాళ్ల మార్పిడి, గుండె స్టెంట్లు, డయాలసిస్
- వీడియో కాన్ఫరెన్స్‌లో తెలుగులో మాట్లాడిన ప్రధాని మోదీ




దిల్లీ: పేద ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. కానీ మా ప్రభుత్వం దాన్ని ప్రతి భారతీయుడికి అందుబాటులోకి తెచ్చేందుకు నిరంతరం కృషి చేస్తోంది అని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ప్రధానమంత్రి భారతీయ జనౌషధి ప్రయోజన (పీఎంబీజేపీ) పథకం లబ్ధిదారులతో ప్రధాని మోదీ నేడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ పథకం ద్వారా వారు ఎలా లబ్ధిపొందారు.. వారి ఆరోగ్య విశేషాలను మోదీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ లబ్ధిదారుడితో ప్రధాని మోదీ తెలుగులో మాట్లాడటం విశేషం.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విజయ్ బాబు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తొలుత ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్న ఆయన ఆ తర్వాత పీఎంబీజేపీ పథకం కింద డయాలసిస్ చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో విజయ్ బాబు పాల్గొని ప్రధాని మోదీతో మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ.. ఆయనతో కాసేపు తెలుగులో మాట్లాడారు.

విజయ్ బాబుజీ.. ఎలా ఉన్నారు? బాగున్నారా? అని మోదీ తెలుగులో అడిగారు. ఆ తర్వాత విజయ్ బాబు మాట్లాడుతూ.. తాను మూడేళ్ల నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నట్లు చెప్పారు. ఏడాది పాటు ప్రైవేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటే చాలా ఖర్చయ్యింది. ఆ తర్వాతి నుంచి పీఎంబీజేపీ పథకం కింద ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించుకుంటున్నాను. ఇప్పుడు ట్రీట్‌మెంట్ బాగుంది అని చెప్పారు.

ఇందుకు ఖర్చేమైనా అవుతుందా అని మోదీ అడగ్గా.. ఎలాంటి ఖర్చు అవట్లేదని కేవలం మందులు మాత్రమే తరువాయి 2లో

### పార్టీలతో ప్రమేయంతో లేకుండా అందరికీ

# సంక్షేమ ఫలాలు

## పడుతున్న వర్షాలతో ఊరూరా జలకళ

## ఆరో రోజు నవ నిర్మాణ దీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి: రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరుస్తున్నామని, అందువల్లే అన్ని వర్గాల ప్రజల్లో సంతృప్తి కనిపిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పేదలందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం కల్పించడం వల్లే ప్రజల్లో భరోసా, ఆనందం అగుపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. నవ నిర్మాణ దీక్ష ఆరో రోజు నిర్వహణపై ఉండవల్లిలోని తన నివాసంలో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గత రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో పంటకుంటలు నిండాయని, ఊరూరా జలకళ ఉట్టిపడుతోందని, రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని సీఎం అన్నారు. భూగర్భజలాలు పెరుగుతున్నాయన్నారు. పంటకుంటల సందర్శనలో అందరూ పాల్గొని రైతులు, గ్రామీణ ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని పిలుపునిచ్చారు.

ఈ ప్రభుత్వం నాలుగేళ్లలోనే ఇంత అభివృద్ధి చేస్తే.. భవిష్యత్తులో ఇంకెంత చేస్తుందో అనే భరోసా ప్రజల్లో రావాలన్నారు. ఆరో రోజు దీక్షల సందర్భంగా గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై చర్చించాలని, నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, ఓడీఎఫ్, ఎల్ఈడీ తరువాయి 2లో

# సహకారంతోనే అభివృద్ధి




- డిసెంబర్ 2014లో సింగపూర్‌తో అవగాహన కుదిరింది
- సీడ్ ఏరియా అభివృద్ధి కోసం ఒప్పందం స్టార్ట్ అప్
- 1691ఎకరాల అభివృద్ధి కోసం స్విస్ ఛాలెంజ్ పద్ధతిలో అభివృద్ధి
- అమరావతి డెవలప్మెంట్ పార్టనర్ షిప్‌లో adcకి 42 శాతం వాటా

అమరావతి: సింగపూర్ అమరావతి ఇన్వెస్ట్మెంట్ హోల్డింగ్స్‌కి భాగస్వామ్యం మొదటి దశలో 666 ఎకరాల

# 18,428 పోలీసు ఉద్యోగాలు..

## వయోపరిమితి సడలింపు ఉత్తర్వులు!

హైదరాబాద్: తెలంగాణలో 18,428 పోలీసు ఉద్యోగ నియామకాలకు సంబంధించి వయోపరిమితిని 3 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం గురువారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పోలీసు నియామక బోర్డు వయోపరిమితి సడలింపు ఉత్తర్వులు కూడా జారీచేసింది. వయోపరిమితిని ఆరేళ్లకు పెంచాలని నిరుద్యోగులు కోరగా.. మూడేళ్లకు పెంచడానికి ప్రభుత్వం అంగీకరించింది. పోలీస్ డిపార్ట్‌మెంట్, డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్ అండ్ ఎస్పీఎఫ్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్) పోస్టులకు ఈ వయోపరిమితి పెంపు వర్తించనుంది. రాష్ట్రంలో మొత్తం 18,428 పోలీసు పోస్టుల భర్తీకి మే 31న నోటిఫికేషన్లు వెలువడ్డాయి. వీటి ద్వారా పోలీసు శాఖలోని 17,156 కానిస్టేబుల్, 1272 ఎస్ఐ పోస్టులను భర్తీ చేయనున్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇంటర్, ఎస్ఐ ఉద్యోగాలకు డిగ్రీ అర్హతగా నిర్ణయించింది. జూన్ 9 నుంచి 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. మొదట గరిష్ఠ వయోపరిమితిని కనీసం ఏడాది సర్వీసు ఉన్న హోంగార్డులకే వర్తింపజేయాలనుకున్నారు. అయితే నిరుద్యోగుల నుంచి వచ్చిన వినతుల మేరకు అందరికీ వయోపరిమితిలో సడలింపు ఇచ్చారు.



# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధానిపై విమర్శ తగదు

- గవర్నర్ నరసింహన్‌కు ఫిర్యాదు
- ప్రజలు ఆ పార్టీకి ఓట్లు ఎలా వేశారో అర్థం కాలేదు
- ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

హైదరాబాద్: ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధాని మోదీని దూషించడంపై ఏపీ బీజేపీ నేతలు గవర్నర్ నరసింహన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏపీ బీజేపీ తరువాయి 2లో




### బీచ్‌లో 3డి ఎఫెక్ట్‌లతో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం మరియు

# టూరిజం కాంప్లెక్స్ పరిశీలన

## కొత్తగా నేవల్ ఏవియేషన్ మ్యూజియం, సీ హారియర్ ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం ఏర్పాటుకు చర్యలు

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి గ్రౌండ్ పార్కింగ్

## వుడా వైబ్‌సైట్ పునః ప్రారంభం

## రాష్ట్ర హెచ్.ఆర్.డి. మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం: ప్రపంచ శ్రేణి వసతులతో విశాఖ సాగరతీరంలో 3డి ఎఫెక్ట్‌లతో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం మరియు టూరిజం కాంపెక్స్ నిర్మాణానికి రంగం సిద్ధం అవుతోందని చెప్తూ సంబంధిత అంశాలను గురువారం వుడా ఉపాధ్యక్షుడు తరువాయి 2లో



# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి అనూహ్య స్పందన

## 650 అభ్యర్థులు రాక



అనకాపల్లి : పట్టణంలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరిగింది. జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్విస్) ఆధ్వర్యంలో గురువారం అనకాపల్లి, నర్సీపట్నంకు చెందిన, విద్యార్థిని, విద్యార్థులకు వయసు విద్యార్హతలు, శారీరక కొలతలు, బట్టి ఎంపిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు ఈనెల 15 వ తేదీన కాకినాడలో తుది ఎంపిక నిర్వహించ బడుతుంది. ఆర్మీ రిక్రూమెంట్ ర్యాలీలో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులను ఉచిత శిక్షణకు ఎంపిక చేయడం జరుగుతుందని, యువజన సెట్విస్ శాఖ మేనేజర్ వై శ్రీనివాసరావు తెలిపారు. అలాగే అనకాపల్లి, పాడేరు, నర్సీపట్నం, విద్యార్థులకు శుక్రవారం విశాఖ పాతబస్టాండ్ వద్ద, గల ఇందిరాప్రియదర్శిని, స్టేడియంలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందన్నారు. సుమారు 640 మంది నిరుద్యోగులు పాల్గొన్నారని, వారికి 1.6 కిలోమీటర్లు, రన్నింగ్‌పోటీ, కొలప్స్, ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 200 మంది, విద్యార్థులను ఉచిత శిక్షణకు ఎంపిక చేయడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. 10 వ తరగతి విద్యార్థులు సోల్జర్ జనరల్ డ్యూటీ, ఇంటర్మీడియ్ సొల్జర్ టెక్నికల్, ఇంటర్, డిప్లొమా విద్యార్థులకు సొల్జర్ టెక్నికల్ ఏవియేషన్, సొల్జల్ నర్సింగ్ అసిస్టెంట్, సొల్జర్ ట్రేడ్స్ మేన్ , సొల్జర్ క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, ఇంటర్ చదివి అత్యధిక మార్కులు పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసరావు తెలిపారు. ఈ ఎంపిక ఈ కార్యక్రమంలో మెడికల్, ఎడ్యుకేషన్, పోలీసులు పిఈటి మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తమ్మ ఆలయ అధ్యక్షునిగా కాండ్రేగుల

అనకాపల్లి : ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీసత్తమ్మతల్లి అమ్మవారి దేవస్థానం అధ్యక్షునిగా కాండ్రేగుల నూకేశ్వరరావు నియమితు లయ్యారు. దేవస్థానం సభ్యులు ఈయన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో దేవస్థానం ఉపాధ్యక్షునిగా, సహాయ కార్యదర్శిగా నూకేశ్వరరావు పలు పర్యాయాలు పనిచేశారు. దేవస్థానం ఉపాధ్యక్షునిగా పిళ్లా త్రినాధరావు, కార్యదర్శిగా మళ్ల సూరిఅప్పారావు, సహాయ కార్యదర్శిగా దాడి శివకృష్ణ, కోశాధికారిగా దొడ్డి రాముడు, సహాయ కోశాధికారిగా ఆడారి నరసింగరావు, కన్వీనర్‌గా ఆడారి అప్పారావు, కో-కన్వీనర్‌గా పెంటకోట అప్పారావు ఎన్నికయ్యారు. కాగా దేవస్థానం గౌరవ అధ్యక్షులుగా యల్లపు వెంకటరమణ, బొడ్డేడ సత్తిబాబు నియమితులయ్యారు. ఈ కమిటీ పదవీ కాలం ఒక సంవత్సరం. ఈ సందర్భంగా



అధ్యక్షునిగా ఎన్నికైన నూకేశ్వరరావు మాట్లా డుతూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రతి బుధవారం రాత్రి 12 గంటల వరకు సామూహిక మహిళలచే భజనలు జరుగుతాయని, త్వరలో అమ్మవారి జాతర నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

# ద్వారపూడిని సందర్శించిన కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం : కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజ పతిరాజు గురువారం ద్వారపూడి గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ఘనవ్యర్థాల నుండి సంపద తయారీ కేంద్రాన్ని, సోలార్ పవర్‌ప్లాంట్ నిర్వహణ పనితీరును, పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు.

ఈయన వెంట జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, ఎమ్మెల్యే మీసాల గీత తదితరులు ఉన్నారు.

# రంజాన్ తోఫా పంపిణీ విజయవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ కె.వి.రమణారెడ్డి



విజయనగరం : రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రంజాన్ తోఫా పంపిణీని జిల్లాలో పౌర సరఫరాల శాఖ పూర్తిగా విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.వి.రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం దాసన్నపేటలో గల పౌర సరఫరాల సంస్థ గిడ్డంగులను జాయింట్ కలెక్టర్ సందర్శించి రంజాన్ తోఫా కార్యక్రమానికై వచ్చిన గోదుమ పిండి. పంచదార, సేమియా, నెయ్యి నిల్వలను స్వయంగా తనిఖీ చేసి నిర్ధారించుకున్నారు. జిల్లాలో గల అన్ని రేషన్ డిపోలకు వెంటవెంటనే వారి వారికి స్టాకుల వారీగా వెల్లవలసిన రంజాన్‌తోఫా సామాగ్రిని వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యాలయ ఉద్యోగులను కూడా పరామర్శించి వారివారి విధి నిర్వహణలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో వున్న 5308 మంది ముస్లీం సోదరులకు రూ.238 రూపాయల విలువ కలిగిన ఐదు కేజీల గోదుమపిండి, రెండు కేజీల పంచదార, కేజీ సేమియా, 100 గ్రాములనెయ్యి, ఒక సంచితో సహా ముస్లిం సోదరులకుపంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఈ రంజాన్ తోఫా పంపిణీని సద్వినియోగం చేసుకుని ముస్లిం సోదరులు రంజాన్ మాసంను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. పౌరసరఫరాల పంపిణీలో రాష్ట్రంలోనే ప్రధమస్థానంలో ఉన్న విజయనగరం జిల్లాలో కొత్త రేషన్ కార్డులు ఇప్పటికే 89 శాతం పంపిణీ చేయడం జరిగిందని, సాంకేతిక సమస్యలను సవరించి మిగిలిన వారికి కూడా 15 రోజులలో కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ షర్మిలా, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశం నేతల భూ దందా.. అధికారుల అండ

## వైయస్సార్ పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీను ఆరోపణ

విజయనగరం: అధికార పార్టీనేతల ఒత్తిడికి తలొగ్గి చట్టాలలోగల లోపాలను తమకు అనుకూలంగా మలచుకొని ప్రజాధనం దుర్వినియోగంనకు పాల్పడుతున్న అధికారులు తప్పించుకోలేరని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయవ్యవహారాల జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) అధికారులను హెచ్చరించారు. నాయకులు అన్ని వేళల్లో అధికారంలో ఉండరని , అధికారులు మాత్రం వారి సర్వీసును పూర్తయ్యేవరకు ఉంటారని , వారి విధినిర్వహణలో ఎవరి ఒత్తిడికి తలవంచకుండా , పేదలు, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం నిబద్ధతో పనిచేయాలని ఆయన కోరారు గురువారం జిల్లా స్థాయి పాత్రికేయులతో కలసి రామభద్రపురం మండలం, శిష్ఠశీతారాంపురం భూములు క్షేత్రస్థాయి పరిశీలన జరిపిన అనంతరం ఆయన విలేఖరులుతో మాట్లాడారు. పేదలకు భూపంపిణీ పథకాలు ప్రభుత్వ యంత్రాంగం అమలు జరిపే ముందు గ్రామ సభ నిర్వహించి లబ్దిదారుల సమక్షంలో కొనుగోలు చేయవలసిన భూముల ధరలు తెలపాలని కనీసం ఈ గ్రామంలో సర్పంచ్‌ను కూడా పట్టించు కోలేదన్నారు. భూములు అమ్మిన దళితేతర రైతులు ఈ భూమిలో పామాయిల్ తోటలు వేసి పంటనష్టం రావడంతో సదరు భూములు అమ్మకానికి పెడితే వాటిని ఎస్సీ సొసైటీవారు అధిక ధరలుకు కొని ఎస్సీలకు పంపిణీ చేసిందని రైతులకే గిట్టుబాటుకాని ఈ భూమిలో గల పంట నిరుపేద ఎస్సీలకు ఏవిధంగా ఉపాధి కల్పిస్తుందని శ్రీనివాసరావు ప్రశ్నించారు. అధికార పార్టీ నేతలు, అధికారులు కలసి మొత్తం కొనుగోలు వ్యవహారం జరిపి సొమ్ముచేసుకొని దళితులను మోసం చేశారని ఆయన ఆగ్రహించారు. తెలుగుదేశం ఆదినుండి ఎస్సీ ఎస్టీలను మోసగిస్తునే ఉందని 2019 ఎన్నికలలో వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి ఈ వర్గాలకు న్యాయం చేస్తారని శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఈ భూములు కొనుగోలు సమయంలో రిజిస్ట్రేషన్ శాఖ, భూమి కొనుగోలు కమిటీలు నిర్ణయించిన ధరలు ప్రక్కన పెట్టి అధిక ధరలకు కొన్న ఈ వ్యవహారంలో తెలుగుదేశం నేతతోపాటు మంత్రి జోక్యం ఉందని అంటూ గతంలో అదనపు జాయింటు కలక్టరుగా పనిచేసిన అధికారి భూమిధరను నిర్ణయించినట్లు తెలుస్తుందని , దీని వెనుక ఎవరి పాత్ర ఎంత అన్నది విచారణ జరపాలని కలక్టరును కలసి కోరుతామని శ్రీనివాసరావు తెలిపారు.ఈ భూములు, పామాయిలుతోటలును క్షేత్రస్థాయిలో పరిశీలించిన పాత్రికేయులు వాస్తవాలను ప్రజలకు తెలపాలని ఆయన కోరారు.

బొబ్బిలి నియోజకవర్గం వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శంభంగి వెంకట చినఅప్పలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలి ప్రాంతంలో భూములు ధరలు 6నుండి 8లక్షలకు మించి లేదని అటువంటిది ఎకరం 14లక్షలకు పెట్టి కొనుగోలు చేసిన ఈ భూవ్యవహారంలో మంత్రి జోక్యంతో స్థానిక నాయకులు ప్రమేయం ఉందని ఆరోపించారు. తెలుగుదేశం నాయకులు బేబినాయన బినామీ పేర్లతో ఈ భూములు కొనుగోలు జరిపించారని, భూములు పొందిన ఎస్సీ లబ్దిదారులు శీతారాంపురం ఓటర్లు కాదని శంబంగి తెలిపారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ వాసిరెడ్డి వరదరామారావు, డిసి.ఎం.ఎస్.చైర్మెన్ ఎస్.వి.రమణరాజు, డిసిసిబి ఉపాధ్యక్షుడు చనుమల వెంకటరమణ, మార్క్‌ఫెడ్ డైరెక్టరు కె.వి.సూర్యనారాయణరావజు, పార్టీ ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములునాయుడు, ఎస్సీసెల్ జిల్లా అద్యక్షులు పి.జైహింద్‌కుమార్ మాట్లాడారు. పార్టీ నాయకులు ఇంటి గోపాలరావు, షావు కృష్ణమూర్తి, పూడి జగదీష్, పెద్దింటి రామారావు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టం పటిష్ఠంగా అమలు చేయాలి

విజయనగరం : జిల్లా విద్యా శాఖాధికారిణి కార్యాలయంలో డిఇఓనాగమణిని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గురువారం కలిసి విద్యా హక్కు చట్టం పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వేమలి చైతన్య బాబు మాట్లాడుతూ ఆరేళ్ళుగా జాతీయవాదులు, విద్యాభిమానులు పోరాడి సాధించుకొన్న 'విద్యా హక్కు చట్టం-2009' అమలు చేయడానికి విద్యాసంఘాల నుండి ఎటువంటి సహకారం కావాలన్నా విద్యార్థి శ్రేయస్సు దృష్ట్యా అందిస్తామని అన్నారు. ఫీజుల నియంత్రణతో పాటు, ఆరోగ్య, వ్యాయామ విద్య, కళలు - సాంస్కృతిక విద్య, విలువలతో కూడిన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు పిన్నింటి కిషోర్, పూసపాటిరేగ మండల అధ్యక్షులు బాలకృష్ణ, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.



**సీనియర్ టీడీపీ నాయకులు సనపల పాండురంగారావు గుండె సమస్యతో సూర్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. రూ.10వేలు ఆర్ధిక సహాయం అందించారు. ఖర్చులకు ఆందోళన చెందవద్దని అండగా వుండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొట్టా పరదేశీయాదవ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.**

మొదటి పేజీ తరువాయి

# బీచ్‌లో 3డి ఎఫెక్ట్‌లతో ఇంటిగ్రేటెడ్ మ్యూజియం మరియు టూరిజం కాంప్లెక్స్ పరిశీలన

పి. బసంత్ కుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావుకు వివరించారు. న్యూ యార్క్, డల్లాస్, బోస్టన్, చికాగో లాంటి ప్రముఖ నగరాల్లో ఉన్న పార్కింగ్‌లు, డిజైన్లను రూపొందించి ఆర్కిటెక్చర్ శ్రీనివాస రామ్మూర్తికి వివరించారు. ఈ నెల 21న సీఎం బాబు నగరానికి వస్తున్నారని, ఈలోగా ప్రణాళికలు సిద్ధం చేసి వారి దృష్టికి తీసుకువెళ్లాలని వుడా ఉపాధ్యక్షులను ఆదేశించారు. సమగ్రమైన సమాచారంతో రూపొందించబడిన వుడా వెబ్‌సైట్‌ను మంత్రి గంటా శ్రీనివాసరావు పునఃప్రారంభించారు.

అనంతరం మంత్రి గంటా పాత్రికేయులతో మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రతిపాదనలను సిద్ధంచేస్తున్నట్లు తెలిపారు. యుద్ధ విమాన మ్యూజియంను తిలకించేందుకు అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని తెలియజేశారు. ఇదే ప్రాంతంలో కొత్తగా నిర్మించనున్న ఆవిఏ

నేవల్ ఆవియేషన్ మ్యూజియం మరియు సీ హారియర్ ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కురుసుర సబ్‌మెరైన్, యుద్ధ విమానాల ప్రదర్శన శాలను అనుసంధానిస్తూ భూగర్భ రహదారి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈయుద్ధ విమాన మ్యూజియంను అనుసంధానిస్తూ నేవల్ ఆవియేషన్ మ్యూజియం, ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియం ఏర్పాట్లను ప్రతిపాదిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సాగర తీరంలో ఇటీవల పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకుని కూడా ఈ అండర్ గ్రౌండ్ పార్కింగ్, ద్విచక్ర, సుమారు 800 కార్లు పార్కింగ్ సౌకర్యానికి కూడా ప్రణాళికలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే విశాఖ ప్రముఖ పర్యాటక కేంద్రంగా ప్రపంచ పటంలోనే సుస్థిర స్థానాన్ని సంపాదించగలదని ఆశాభావాన్ని మంత్రి వ్యక్తం చేశారు. సమగ్రమైన సమాచారంతో రూపొందించబడిన వుడా వెబ్‌సైట్ ద్వారా రెంటల్ పేమెంట్లు, ఆన్‌లైన్ బుకింగ్‌లు చేసుకోవచ్చునని ఆయన విజ్ఞప్తి చేశారు.

***దరఖాస్తు చేసుకునేందుకు మరికొంత గడువు***

దాకమర్రి వుడా లేఅవుట్‌లో ప్లాట్‌లకు నిర్ణయించిన వుడా రేటు తక్కువగా ఉన్నందున, ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఖర్చు ఎక్కువగా ఉన్నందుని వుడా ప్లాట్ల వినియోగదారులు నష్టానికి గురి కాకుండా నిర్ణీత రేటును వుడా త్వరలోనే ఖరారు చేయనుందని మంత్రి తెలిపారు. ఈ రేటు వల్ల ప్రజలు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు కొంత గడువును ఇన్ననున్నట్ల మంత్రి వివరించారు. అనంతరం డ్రా తీస్తామన్నారు.

వుడా అన్ని విభాగాలకు చెందిన అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# పేద ప్రజల వైద్య పరిరక్షణకే జనౌషధి

కొనుక్కుంటున్నానని చెప్పారు. ఆ మందులు కూడా జనౌషధి కేంద్రాల నుంచే తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పథకం తీసుకురాకపోతే తనలాంటి బడుగు, బలహీన వర్గాల వారు చనిపోయేవారని విజయ్ బాబు అన్నారు. ఆ తర్వాత మోదీ మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా మిగులుతున్న డబ్బులను మంచిగా వాడుకోండి. పిల్లలు, అమ్మాయిల చదువులకు ఉపయోగించండి. చేస్తారు కదా అని అన్నారు.

పేద ప్రజలకు అందుబాటు ధరల్లో మెరుగైన వైద్యాన్ని అందించేందుకు 2016 నవంబరులో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి భారతీయ జనౌషధి ప్రయోజన పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద తక్కువ ధరకే మోకాళ్ల మార్పిడి, గుండె స్టెంట్లు, డయాలసిస్ వంటి చికిత్స అందిస్తోంది. దీంతో పాటు దేశవ్యాప్తంగా జనౌషధి కేంద్రాలను కూడా ఏర్పాటుచేశారు. వీటిలో 600లకు పైగా మందులు, 154 శస్త్రచికిత్స పరికరాలు తక్కువ ధరకే అందిస్తున్నారు.

# పార్టీలతో ప్రమేయంతో లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు

వీధి దీపాలు ఇలా అన్నింటినీ సందర్శించాలని అధికారులకు సూచించారు. పచ్చదనం పెంపుపై ప్రజలను చైతన్యపరచాలన్నారు. నాలుగేళ్ళలో సాధించిన అభివృద్ధి చూసి తాను గర్వపడుతున్నానని ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేశారు. ప్రజాసేవలో ఉన్నంత ఆనందం, సంతృప్తి మరే రంగంలోనూ రాదని.. అదే ప్రజాస్వామ్యంలో ఉన్న గొప్పతనమని అన్నారు. మంచిని చెడుగా, చెడును మంచిగా చూపాలని కొందరు ప్రయత్నిస్తున్నారని, వాళ్ల కుట్రలు, కుతంత్రాలు నెరవేరవని చంద్రబాబు అన్నారు. ఎవరు మంచో, ఎవరు చెడో ప్రజలందరికీ తెలుసునని పేర్కొన్నారు.

# సహకారంతోనే అభివృద్ధి



అభివృద్ధి ఐటీ., బ్యాంకింగ్ రిటైల్, బిజినెస్., ఎంటర్టైన్మెంట్ రంగాలలో అభివృద్ధి జరుగుతుంది. తీవ్ర కసరత్తుతో పక్కాగా ఒప్పందం చేశాముస్కిల్ డెవలప్మెంట్ ,కెపాసిటీ బిల్డింగ్, ఎయిర్ కనెక్టివిటీ లు ఉంటాయి. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పాను సింగపూర్ లాంటి నగరాన్ని నిర్మిస్తామని ఆ రోజు చెప్పాము గతంలో ఐటీ కంపెనీల కోసం అమెరికా వెళ్ళాను, 99లో. ఈ సారి మొదటి పర్యటన సింగపూర్ కి వెళ్ళాను. అక్కడి పరిస్థితులు నాకు బాగా నచ్చాయి. ఎక్కడి ప్రజాలైన సింగపూర్‌లో ఉండాలని కోరుకుంటారు. అక్కడ అత్యుత్తమ ప్రమాణాలు ఉంటాయి కాబట్టి మంచి నగరాన్ని నిర్మించడంలో సహకరించాలని కోరాను. జపాన్, దుబాయ్., ఇతర దేశాలను కూడా నగర నిర్మాణం కోసం రమ్మని అడిగాను. పెట్టుబడులు, సుపరిపాలన. ,అన్ని విషయాల్లో సహకారం కావాలని అడిగాము. ఆరు నెలలకు ఒకసారి సింగపూర్ మంత్రి రావడం., మనం అక్కడకి వెళ్లడం జరుగుతున్నాయి రాష్ట్రం మూడు దశల్లో భూమి కేటాయిస్తుంది. సాలిడ్ వేస్ట్ మనేజ్మెంట్‌లో మంచి పద్ధతులు ఇక్కడ అమలు చేస్తాము నైపుణ్య అభివృద్ధి కోసం సింగపూర్ మెష్ సంస్థ తో ఒప్పందం సింగపూర్ నుంచి రాకపోకలు సాగించడానికి అన్నిటా నుమతులు ఇస్తాము. వచ్చే నెలలో జరిగే సమ్మిట్ లోగా విజయవాడ నుంచి ఎయిర్ కనెక్టివిటీ ఇస్తాము లైబ్రరీ ల అభివృద్ధి కోసం స్టడీ ప్రోగ్రాం చేస్తాము. మూడు దశల్లో 15ఏళ్లలో అభివృద్ధి చేస్తారు. పూర్తి పారాదర్సకంగా పనులు మొదలు జరుగుతాయి

సింగపూర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చంద్ర బాబు

అమరావతిని సింగపూర్ గా మార్చండి. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా నదీ అభిముకంగా అమరావతి ప్రాంతం ఉంది. అమరావతి లో ఉన్న మానవ వనరుల్ని వాడుకుని అత్యుత్తమ నగరాన్ని నిర్మించండి. సింగపూర్ మంత్రి ఈశ్వరన్ ఇదొక మైలురాయి వంటి ఘట్టం, ఏపీ సింగపూర్ మధ్య చారిత్రక ఒప్పందం కుదిరింది ఎంతో దార్శనికతతో., ఎలాంటి న్యాయ పరమైన ఇబ్బందులు రాకుండా ఒప్పందం చేసుకున్నాము. ఈ ఒప్పందాన్ని మనఃపూర్తిగా స్వాగతిస్తున్నాం. మా సిబ్బంది ఇప్పటికే పని చేస్తున్నారు. పనుల్ని వేగవంతం చేస్తాము., విస్తృత ప్రయోజనాల కోసం ఇరు పక్షాలు కలిసి పని చేస్తాము. అమరావతి పార్ట్నర్ షిప్ ఆఫీస్ ని విజయవాడలో ఏర్పాటు చేసాము. ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ఈ కార్యాలయం ఉపయోగ పడుతుంది. అత్యద్భుత ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించడానికి ఇది ఉపయోగ పడుతుంది వరల్డ్ సిటీ సమ్మిట్ లో అమరావతి నిర్మాణాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తాము .రాజధానికి భూములు ఇచ్చిన వారికి సింగపూర్ చూపించాము. ,వారి భూముల్లో ఎం జరుగుతుందో వివరించాము. సింగపూర్ నుంచి విద్యార్థులను తీసుకు వచ్చి ఇక్కడ ఎం నిర్మిస్తున్నారో చూపిస్తాము.

# ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధానిపై విమర్శ తగదు

అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రధానిపై మంత్రి అఖిల ప్రియ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరామని గవర్నర్‌ను కోరినట్లు చెప్పారు. ప్రజలు ఆ పార్టీకి ఓట్లు ఎలా వేశారో తనకు అర్థం కాలేదని, చాలా సంస్కారహీనమైన భాష దేశ ప్రధానిమీద వాడుతున్నారని ఆయన విమర్శించారు.

మంత్రి అఖిల ప్రియను మంత్రి వర్గం నుంచి తొలగించాలని ఆయన బీజేపీ తరపున డిమాండ్ చేశారు. ఈ మేరకు గరవర్నర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన చెప్పారు.

## అనుమతులు లేకుండా డ్రోన్లు వినియోగిస్తే చర్యలు తప్పవు

### ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు



కంచరపాలెం : సమస్యత్మక ప్రాంతల్లో ఎటువంటి అనుమతులు లేకుండా డ్రోన్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు పెర్కొన్నారు . ఈమేరకు గత నెల 17 వ తేది న చెన్నై నుండి విశాఖపట్నం ఎయిర్ పోర్టు కు వస్తున్న విమానం రన్ వై పై టేకాఫ్ అవుతున్న సమయంలో పైలెట్ ఎదురుగ డ్రోన్ ను గుర్తించాడు . అయితే పైలెట్ చాక చక్యంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదమే తప్పిం,. ఈ విషయమై పైలెట్ నేవి ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో ఐ .ఎన్.ఎస్ డేగా లెఫ్టనెంట్ కమాండర్ జి.ప్రాంషిష్ ఎయిర్ పోర్ట్ జోన్ పోలీస్‌లకు పిర్యాదు చేశారు .పిర్యాదు స్వీకరించిన ఎయిర్ పోర్ట్ సి.ఐ మళ్ల శేషు కేసు దర్యాప్తు చేపట్టారు దర్యాప్తులో బాగంగా నగరంలో కొంతమంది స్టుడియో నిర్వహకులు ఎటువంటి అనుమతులు లేకుండా వినియోగిస్తున్న డ్రోన్ లను సీజ్ చేసారు . ఇప్పటికే డ్రోన్ లను వినియోగిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచరిస్తున్నామన్నారు .

**డ్రోన్లు వినియోగంలో అనుమతులు తప్పనిసరి** : డ్రోన్లు వినియోగిస్తున్నవారు డి.సి.ఎ నుండి లైసెన్స్ పొందాలని సి.ఐ మళ్ల శేషు సూచించారు . అదేవిదంగా ఎదైనా శుభాకార్యాలు , సమావేశాల సమయంలో డ్రోన్లు వినియోగిస్తే జిల్లా కలెక్టర్ కార్యలయం నుండి అనుమతి పోందాలని ఆలాగే డ్రోన్‌ల్ల బరువు 250 గ్రాముల బరువు మించరాదన్నారు . ముఖ్యంగా ప్రభుత్వ షెక్టర్స్ లో డ్రోన్లు వినయోగించడం నిషిద్ధమని గుర్తు చేశారు . ఎన్ .ఏడీ కూడలి విమానాశ్రయం , డిఫెన్స్ షెక్టర్ ఎన్ .ఏడీ , ఎన్ .ఎస్ టి ఎల్ తదితర శాఖలు ఉన్నాయని ఆయా ప్రాంతల్లో ఎవరైన డ్రోన్లు వినియోగిస్తే తమకు సమాచారం అందించాలని అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తమని అన్నారు .

## ఆసెట్ కౌన్సెలింగ్ కేంద్రం సందర్శించిన వీసీ

### ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించే సదుపాయం ఏర్పాటు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పీజీ కోర్సుల్లో, సమీకృత కోర్సుల్లోప్రవేశాలకు నిర్వహిస్తున్న ఆసెట్, ఆఈట్ ప్రవేశాల సర్టిఫికేట్ల పరిశీలన కేంద్రాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు గురువారం ఉదయం సందర్శించారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించడానికి అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంపట్ల వీసీ సంతోషం వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రశాతంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించడానికి ఆన్‌లైన్ విధానాన్ని సైతం ఏర్పాటు చేయడం పట్ల అధికారులను అభినందించారు. విద్యార్థుల సమస్యను గుర్తించి సత్వరం పరిష్కారం చూపడం ఎంతో అవసరమన్నారు.. కేంద్రం వద్ద విద్యార్థుల సందేహాలకు వీసీ నాగేశ్వర రావు స్వయంగా సమాధానమిచ్చారు. కౌన్సెలింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి వీసీ సంతృప్తి వ్యక్తం చేశారు.

# 8 మందికి రూ.3లక్షల 82 వేలు

# సిఎం సహాయనిధి పంపిణీ



నర్సీపట్నం : రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఎనిమిది మందికి చికిత్స కొరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసిన రూ.3.82 వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా ఎంతోమంది పేదవారికి మేలు జరుగుతుందన్నారు. వృధ్ధులకు చిన్న పిల్లలకు చికిత్స నిమిత్తం ఎక్కువ మొత్తంలో నిధుల మంజూరు చేశారన్నారు. సహాయనిధి చెక్కులు పొందినవారు నాతవరం గ్రామానికి చెందిన మాకిరెడ్డి వెంకటరమణ, బత్స రాజబాబు, నాతవరం మండలం మర్రిపాలెం గ్రామానికి చెందిన బత్స రాజ్యలక్ష్మి, మోర్త చిన్న, గాంధీనగరానికి చెందిన చెక్కా అప్పారావు, పిల్లి రమణమ్మ, గొలుగొండ మండలం చీడి గుమ్మల గ్రామానికి చెందిన షేక్ సత్తార్, మాకవరపాలెం మండలం బూరుగుపాలెం గ్రామానికి చెందిన వబ్బలరెడ్డి కన్నబాబు ఉన్నారు.

# 10 న విశాఖ అత్యుత్తమ పాత్రికేయ పురస్కారాల సంబరాలు

విశాఖపట్నం : అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న వైజాగ్ జర్నలిస్టు ఫోరమ్ (వి జె ఎఫ్ ) పాత్రికేయ పురస్కారాల సంబరాలు ఈ నెల 10 న వైభవంగా నిర్వహించనున్నట్లు వి జె ఎఫ్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వి జె ఎఫ్ నిర్వహిస్తున్న ఈ పురస్కారాలను పాత్రికేయ రంగం లో అత్యుత్తమ ప్రదర్శన చూపించిన పాత్రికేయులకు అందించడం జరుగుతుందని తెలిపారు. విశాఖ కేంద్రంగా నడుపబడుతున్న వివిధ ప్రసార మాధ్యమాలలో విధులు నిర్వహిస్తున్న వందలాది మంది పాత్రికేయుల్లో అత్యున్నత సేవలు అందించిన 24 మందికి ఈ సంవత్సరం పాత్రికేయ పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. వీటిల్లో కపిల గోపాలరావు పురస్కారం ( పెద్ద పత్రికల లో సేవలు అందించిన వారికి ). మాసూనా అవార్డు (చిన్న పత్రికలూ, పీరియాడికల్స్ లో సేవలు అందించినవారికి). స్పెషల్ జ్యూరీ అవార్డులు - 2 , వివిధ విభాగాల నుంచి ఉత్తమ జర్నలిస్టులు గా ఎంపికైన వారి లో బెస్ట్ క్రైమ్ రిపోర్టర్ - 2 , ( ప్రింట్ మరియు టీవీ ), బెస్ట్ స్పోర్ట్స్ జర్నలిస్ట్ - 2 , ( ప్రింట్ మరియు టీవీ ), బెస్ట్ మహిళా జర్నలిస్ట్ - 2 , ( ప్రింట్ మరియు టీవీ ),బెస్ట్ డెస్క్ జర్నలిస్ట్ - 2 , ( ప్రింట్ మరియు టీవీ ), బెస్ట్ ఫోటో జర్నలిస్ట్ - 2 , బెస్ట్ న్యూస్ ప్రజెంటర్ -1 , బెస్ట్ సీనియర్ జర్నలిస్ట్ - 1 , బెస్ట్ మ్యాగజైన్ - 1 , బెస్ట్ కల్చరల్ జర్నలిస్ట్ - 1 , బెస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ - 2 , బెస్ట్ జర్నలిస్ట్ - 5 అవార్డులు అందించనున్నట్టు వివరించారు.

## ప్రజలు ఆరోగ్యానికి అండడా నిలుస్తున్న

## ఎమ్.పి.ఎమ్ ట్రస్టు వైద్య శిభిరాలు

### ముడసర్లోవ శిభిరానికి విశేష స్పందన



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం స్థానిక ముడసర్లోవ లోని 1వ వార్డు మండల ప్రాథమిక పాఠశాల లోని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా ఎమ్‌పిఎమ్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికులలో అధికశాతం మంది కాలుష్య సమస్యలు, కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యులు గుర్తించారు.

**వర్షాకాలం సీజనల్ వ్యాధులతో జాగ్రత్త** : గీతం వైద్యాధికారి

వర్షాకాలం సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని గీతం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు.వైద్య శిభిరానికి హజరైన ఆయన వర్షాకాలం దోమల వ్యాప్తి, అంటువ్యాధులు, కలుషిత నీటి విషయంలో తీసుకోవలసిన పరిరక్షణ చర్యలు తెలయజేశారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు,పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 220 మందికి దంత పరీక్షలు, 250 మందికి కంటి వైద్య పరీక్షలు, 180 మంది స్త్రీ సంబంధిత పరీక్షలు, 200 మంది సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయుకులు ధర్మారావు ట్రస్ట్ నిర్వాహకులు పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ

### - ప్రతి పాఠశాల ఉత్తర్వులు విధిగా అమలుచేయాల్సిందే

### - రాష్ట్ర మానవవనరుల అభివృద్ధిశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : విశాఖ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నట్లు రాష్ట్ర మానవవనరుల అభివృద్ధిశాఖామంత్రి గంటా శ్రీనివాసరావు ప్రకటించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ వినతి మేరకు గత నాలుగేళ్లుగా జర్నలిస్టుల పిల్లలకు ఈ ఫీజు రాయితీ కల్పిస్తున్నామన్నారు. గురువారం ఉదయం మంత్రి నివాసంలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను మంత్రి గంటా చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రతిఏటా విద్యారంగానికి పెద్దమొత్తంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు కేటాయిస్తూ వస్తున్నరన్నారు. ఇదే సమయంలో సమాజం కోసం పాటుపడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివిధాలుగా చేయూతనందిస్తుందన్నారు. జిల్లాలో ప్రతిఒక్క పాఠశాల విధిగా ఈ ఉత్తర్వులను అమలుచేయాల్సిందేనన్నారు. రాష్ట్రంలోనే ఇతర జిల్లాలలో జర్నలిస్టులకు ఈ పథకం అమలుచేస్తున్నామన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి డి.ఇ.ఓ. బి. లింగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మంత్రి జారీచేసిన ఉత్తర్వులను ప్రతిఒక్క పాఠశాల అమలుచేయాలని అలా ఎవరైనా అమలుచేయకపోతే తమ దృష్టికి తీసుకురావలని కోరారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత నాలుగు ఏళ్లుగా జిల్లాలో జర్నలిస్టులకు 50% ఫీజు రాయితీ కల్పిస్తున్నారన్నారు. ఇందుకు సహకరించిన మంత్రి గంటా, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, డి.ఇ.ఓ. లింగేశ్వరరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుమన్నారు. విద్య, వైద్యానికి తమ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.జె.ఎఫ్. కార్యదర్శి ఎస్. దుర్గారావు, ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఇరోతి ఈశ్వరరావు, ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, గిరిబాబు, మాధవరావు, గయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## *గత 49 సంవత్సరాల్లో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఉద్యోగులు*



విశాఖపట్నం : కోరమండల్ ఫెర్టిలైజర్స్ యాజమాన్యంతో కుదిరిన ఒప్పందం ప్రకారం 2017-18 సంవత్సరానికి ప్రతి

కోరమండల్ ఉద్యోగికి రూ.71,870 నుంచి రూ.78.120/-లు ఇన్సెంటివ్ వస్తుంది. రాష్ట్రంలోనే భారీ ఫెర్టిలైజర్స్ పరిశ్రమ అయిన విశాఖలోని మురుగుప్ప ఇంటర్నెషనల్‌కు చెందిన కోరమండల్ ఫెర్టిలైజర్స్ 10.66 లక్షల టన్నుల గరిష్ట ఉత్పత్తిని సాధించింది. దాని ప్రకారం అత్యంత ఇన్సెంటివ్‌ను ఈ సంవత్సరం కార్మికులకు వచ్చే విధంగా యూనియన్ కృషి చేసి ఒప్పందం చేసింది.

కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఎఫ్ఇయు) రాష్ట్రంలోనే "ఒకే పరిశ్రమలో ఒకే యూనియన్" పద్దతిని గత 49 సంవత్సాల నుంచి కొనసాగిస్తున్నది. కార్మికులు రెండో యూనియన్ లేకుండా ఒకే యూనియన్ ద్వారా ఐక్యమత్యంగా తమ హక్కులు సాధించి వేతన ఒప్పందాలు ప్రతి 4 సంవత్సరాలకు జరుగుతున్నది. నూతన వేతన ఒప్పందం 2019 లో జరగవలసి వుంది. 2018 అక్టోబర్ 21 నుంచి యూనియన్ స్వర్ణోత్సవాలు జరుగుతాయి. అఖిల భారత స్థాయిలో కార్మిక సంఘాల నాయకులను ఆహ్వానించి కార్మిక ఐక్యతపై సెమినార్లు నిర్వహించబడతాయి. కోరమండల్ ఫెర్టిలైజర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఎఫ్ఇయు) ఆధ్వర్యంలో ౧తీఘ౧వ Unioin Social Responsibility (T.U.S.R ) నిర్వహిస్తున్నాం. ప్రతి ఉద్యోగి నెలకు రూ.40/-లు చొప్పున తమ జీతంలో ౧.ఖ౧.= కు విరాళాలిస్తారు. అంతే మొత్తాన్ని యాజమాన్యం మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇస్తుంది. ఈ మొత్తం విరాళంతో వికలాంగులకు త్రిచక్ర వాహనాలు, పేద పిల్లలకు పుస్తకాలు వగైరా అందించడం జరుగుతున్నది. ప్రతి సంవత్సరం ఒకరోజు కార్మికులు రక్తదానంలో పాల్గొంటారు. ఈ నెల 14వ తేదీన అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా సుమారు 200 మంది రక్తదానం శిబిరంలో పాల్గొంటారు.

## గీతంలో ముగిసిన నైపుణ్య శిక్షణ తరగతులు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బందికి గత 11 రోజులుగా జరుగుతున్న వేసవి నైపుణ్య శిక్షణ తరగతులు గురువారం ముగిసాయి. ఈ సందర్భంగా గీతం సెంటర్ ఫర్ లెర్నింగ్ అండ్ సస్టైనబిలిటీ డైరక్టర్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగ స్తులలో ఆత్మవిశ్వాసం, మెరుగైన పనితీరు పెంచేవిధంగా 11 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాన్ని వినూత్నంగా రూపొందించామన్నారు.

ఈ తరహ కార్యక్రమాలు మరికొన్ని నిర్వహిస్తామన్నారు. గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ డైరక్టర్ డాక్టర్ బి.నళిని మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ ద్వారా వృత్తిలో రాణించవచ్చునన్నారు. రోజువారి విధి నిర్వహణలో ఎదురయ్యే వత్తిడలను ఎదుర్కొనే సామార్ధ్యాన్ని పెంచుకోవాలన్నారు.

కార్యక్రమం లో ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.స్వాతి, రీసోర్సు పర్సన్లు త్రదితరులు పాల్గొన్నారు.

## నవ నిర్మాణ దీక్షలో ప్రజల హాజరు పెరగాలి

### - నేడు పెద్ద ఎత్తున మహా సంకల్పం

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం



విశాఖపట్నం: గ్రామాల్లో నిర్వహిస్తున్న నవ నిర్మాణ దీక్షలో ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ కొయ్యూరు మండల కార్యాలయం నుండి ప్రత్యేకాధికారులు, మండలాధికారులతో వీడియో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలకు ప్రజలు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యే విధంగా సాధికార మిత్రలు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. మండలవారీగా ప్రజల హాజరుపై కలెక్టర్ సమీక్షించారు. తక్కువ హాజరు వున్న మండలాధికారులను కారణాలపై ఆరా తీశారు. గ్రామసభలో ప్రజల నుండి వినతులను స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం, అన్నింటిని యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను తెలియజెప్పడం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, పింఛన్లు, రేషన్‌కార్డులు, సంక్షేమశాఖల ద్వారా ఆస్తుల పంపిణీ, ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు, తదితర అంశాలను చేపట్టా లన్నారు. మండల ప్రత్యేకాధికారులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి నివేదికలను, ఫోటోలను, వీడియోలను సకాలంలో పంపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నవనిర్మాణ దీక్ష ముగింపు రోజైన 8వతేదీన మహా సంకల్పం కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోనూ, జిల్లా ప్రధాన కేంద్రంలోనూ పెద్ద ఎత్తున నిర్వహించాలని ప్రత్యేకాధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలననుసరించి ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరపడానికి ఏర్పాట్లను గావించాలన్నారు.

విశాఖజిల్లాను బహిరంగ మల విసర్జన రహితంగా మారి నప్పటికి మైదాన ప్రాంతంలో 80శాతం పైబడి, గిరిజన ప్రాంతంలో 38శాతం టాయిలెట్లు మాత్రమే జియో ట్యాగింగ్ జరిగిందని, వారంలోగా శతశాతం జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌ఛార్జి జెడ్పి సిఇఓ రమణమూర్తి, కల్యాణ చక్రవర్తి, రవికుమార్, ఎన్ఐసి పాషా, సిపిఓ రామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## *గీతం బిఎస్సీ కోర్సులకు 9న ప్రవేశ పరీక్ష*

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఇంటర్ బైపిసి, ఎంపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు నిర్వహిస్తున్న బిఎస్సీ కోర్సులలో ప్రవేశానికి జూన్ 9వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు.

ఇంటర్ బైపిసి సబ్జెక్టులతో ఉత్తీర్ణత అయిన విద్యార్థులకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా బ్యాచులర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (బిఇఎమ్), బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (బిసిఎ), ఐదేళ్ల ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ,బిఎస్సీలో బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, బయెఇన్ఫర్మేటిక్స్, బయోటెక్నాలజీ,ఫుడ్ టెక్నాలజీ కాంబినేషన్‌లతో కోర్సులను ఆఫర్ చేస్తున్నారు.అలాగే ఎంపిసి విద్యార్థులకు మేథ్స్,పిజిక్స్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్ కాంబినేషన్‌లతో బిఎస్సీ డిగ్రీ కోర్సులను ఆఫర్ చేస్తున్నామని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు.గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు ఐదేళ్ల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు. ఇంటర్మీడియట్‌లో ఎంపిసి లేదా బైపిసి సబ్జెక్టులలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్ధులు ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశం పొందే విద్యార్థులకు ప్రముఖ ఔషధ తయారీ పరిశ్రమ లారెస్ ల్యాబ్స్ వార్షిక ఫీజును చెల్లించడంతో పాటు, సంవత్సరానికి 50 వేల రూపాయల స్కాలర్‌షిప్‌ను అందజేయనుందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. వీటి వివరాలకు గీతం వెబ్‌సైట్‌ను పరశీలించవచ్చునన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు

మానవాళికి పెనుముప్పుగా మారిన ప్లాస్టిక్ గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగటమే కాదు, ప్లాస్టిక్ నివారణకు సమాయత్తమవటం ముదావహం. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ జూన్-5 ప్రపంచ పర్యావరణ దినం సందర్భంగా దేశదేశాల్లో ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా కదం తొక్కటం ఆహ్వానించదగ్గ పరిణామం. మనిషి ఎన్నో ఆవిష్కరణలు, మరెన్నో వస్తువుల తయారీ చేసినా ప్లాస్టిక్ అంత పెను ప్రమాదంగా మరేదీ మారలేదు. మొదట్లో కొన్ని ప్రత్యేక వస్తువులు, పదార్థాల నిల్వకు, అత్యవసర పరిస్థితుల్లో చౌకగా, సులువుగా వినియోగించేందుకు వీలుగా ప్లాస్టిక్ వస్తువుల తయారీ ప్రారంభమైనా,అది విశృంఖలమై సర్వత్రా వ్యాపించింది. అభివృద్ధి లో కీలక భూమిక పోషించే ఇనుము, ఉక్కు వస్తువుల తయారీ కన్నా, ఇవ్వాళ ప్లాస్టిక్ వస్తువుల తయారీనే ఎక్కువగా ఉంటున్నది. 1950 ప్రాంతంలో 20 లక్షల టన్నుల ప్లాస్టిక్ వస్తువుల తయారీతో ప్రారంభమై నేడది 836 కోట్ల మెట్రిక్ టన్నులకు చేరింది. ఇదిలాగే కొనసాగితే 20 50 కల్లా 3400 కోట్ల మెట్రిక్ టన్ను లకు చేరుకుంటుందని అంచనా. మన దేశంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం బాగా పెరిగిపోయి రోజుకు 25వేల టన్నుల చెత్త పోగవుతున్నది. మన హైదరాబాద్‌లో కూడా రోజుకు 40 టన్నుల ప్లాస్టిక్ చెత్త పోగవుతున్నదని అంచనా. ఇలా తయారవు తున్న ప్లాస్టిక్‌లో తొమ్మిది శాతమే రీ సైక్లింగ్ చేసి ఇతర వస్తువుల తయారీకి వినియోగిస్తున్నారు. 12 శాతం ప్లాస్టిక్‌ను కాల్చి బూడిద చేసినా, ఇంకా 79 శాతం ఏమీ చేయలేని విధంగా మిగిలి గుట్టలుగా పేరుకుపోతున్నది. ఒకానొక అంచనా ప్రకారం సముద్రంలో జీవరాసుల పరిమాణాన్ని మించి ప్లాస్టిక్ వ్యర్థాలున్నట్టు తెలుస్తున్నది. మరో వైపు సర్వత్రా వినియోగించ బడుతున్న ప్లాస్టిక్‌తో నదీనదాలు, భూ ఉపరితలమంతా కాలుష్యమయం అవుతున్నది. ప్లాస్టిక్ మూలంగా రెండు విధాలుగా ప్రమా దం ముంచుకొస్తున్నది. ఇబ్బడి ముబ్బడిగా, నియంత్రణ లేకుండా ప్లాస్టిక్ వస్తువుల తయారీ, వినియోగం తర్వాత చెత్తగా మారుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు భూ ఉపరితలాన్ని కప్పేస్తున్నా యి. ఏ పదార్థమైనా కొన్ని రోజులు, వారాల గడువులో మట్టిలో కలిసిపోతుంది. ఇలా మట్టిలో కలిసిపోయే పదార్థంతో ఎలాంటి సమస్య ఉండదు. కానీ ప్లాస్టిక్ పదార్థం మాత్రం మట్టి లో కలిసిపోవటానికి కొన్ని వందల ఏండ్లు పడుతుంది. అప్పటి దాకా ప్లాస్టిక్ చెత్త భూ ఉపరితలంతో పాటు, పర్యావరణానికీ, సమస్త ప్రాణికోటికీ ప్రాణాంతకంగా మారుతున్నది. నదుల్లో కొట్టుకుపోయి సముద్రంలో ప్లాస్టిక్ చెత్తంతా చేరటంతో ఏటా పదిలక్షల సముద్ర పక్షులు చనిపోతున్నాయి. ఇంకా లక్షదాకా ఇత ర సముద్ర జీవులు ప్లాస్టిక్‌తో ప్రాణాలు వదులుతున్నాయి. ఇక దేశవ్యాప్తంగా ప్లాస్టి క్ వ్యర్థాలు తిని రోజుకు వంద ఆవులు చనిపోతున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఆ మధ్య ఓ ఆవు తీవ్రమైన కడుపు ఉబ్బుతో ఆయాసపడుతుంటే దానికి సర్జరీ చేస్తే దాని కడుపునుంచి 35కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలు బయట పడ్డాయి. ఈ మధ్యనే ఓ తిమింగలం ప్లాస్టిక్ వ్యర్థా లు మింగి చనిపోయి సముద్రపు ఒడ్డుకు కొట్టుకు వచ్చిన ఉదంతం అందరినీ కలిచివేసింది. మనిషి సౌకర్యం, అవసరం కోసం ఉత్పత్తి అయిన ప్లాస్టిక్ ఇవ్వాళ ప్రాణాలకే కాటు వేస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాలతో మనిషి ఎదుర్కొంటున్న సమస్యలకు తోడు వాటి వినియోగంతో ఎదురవుతున్న సమస్యలు అనేకం. ప్లాస్టిక్ వస్తువులలో నిలువ చేసిన ఆహారపదార్థాలను తినడం వల్ల హానికరమైన విష పదార్థాలు మనిషి శరీరంలోకి నేరుగా చేరుతున్నాయి. నాణ్యతలేని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు, నీళ్ల బాటిల్స్, నీటి డబ్బాలు, టీ కప్పులు తదితర వాటితో తీవ్రమైన శారీరక సమస్యలు, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాలు వస్తున్నాయి. జీర్ణకోశ సంబంధిత వ్యాధులే కాకుం డా మానసిక వ్యాధులు కూడా వస్తున్నాయి. ఈ విధంగా ముప్పుగా మారిన ప్లాస్టిక్‌పై మానవాళి మొత్తం సమైక్యంగా పోరాటం చేయాలి. ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా దేశ దేశాల్లో ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం ఊపందుకోవటం మంచి పరిణామం. ఇప్పటికే మన దేశంలో కూడా 25 రాష్ట్రాల్లో ప్లాస్టిక్‌పై నిషేధాన్ని విధించారు. కర్ణాటక, పంజాబ్‌లో గత రెండేండ్ల నుంచే ప్లాస్టిక్ వాడకంపై నిషేధం ఉన్నది. ఇటీవలే మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్ రాష్ట్రాల్లో కూడా నిషేధం విధించారు. తెలంగాణ రాష్ట్రం కూడా ప్లాస్టిక్ వాడకంపై పెద్ద ఎత్తున చైతన్య కార్యక్రమాన్ని చేపట్టింది. హైదరాబాద్ నగరంలో వినియోగించే ప్లాస్టిక్ సంచులు 50 మైక్రాన్ల కన్నా తగ్గితే జరిమానా విధించటంతో పాటు, శిక్షార్హమైన నేరంగా పరిగణించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అయితే ప్రభుత్వం తీసుకునే చర్యలతోనే ప్లాస్టిక్ భూతాన్నుంచి విముక్తులవటం సాధ్యం కాదనేది కొన్నేండ్లుగా ఎదురవుతున్న అనుభవం.

# టెక్నాలజీతో నేరస్తుల ఆటకట్టిస్తున్న పోలీసులు



విజయనగరం : జిల్లా పోలీసుశాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, నేరాలను తక్కువ వ్యవధిలోనే ఛేధిస్తూ, నేరస్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. జిల్లాలో నేరాలు నమోదైన వెంటనే, పోలీసులు రంగప్రవేశం చేయడం,ఆధునిక సాంకేతిక పద్ధతులతో తక్కువ వ్యవదిలోనే మిస్టరీని ఛేధించడం, నేరస్థుల్ని కటకటాలు పాలు చేయడంతో జిల్లా పోలీసుల పనితీరు ప్రస్తుతం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఇందుకు నిదర్శనంగా ఇటీవల నెల్లిమర్ల పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసు నిలిచింది. వివరాల్లోకి వెళ్ళితే... 21.03.2018దిన నెల్లిమర్ల మండలం సీతారామునిపేటకు చెందిన లెంక రామానుజులు నెల్లిమర్ల స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు వెళ్ళి, తన బ్యాంకు ఖాతాలోగల నగదును తీసేందుకు ప్రయత్నించగా, తన ఖాతాలో ఉండాల్సిన మొత్తం కంటే తక్కువగా ఉండడం, బ్యాంకు అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా, తన ఖాతా నుండి ఎవరో తెలియన వ్యక్తి ఎటిఎం పిన్ సహాయంతోనగదును తీసినట్లుగా తెలిపారు. ఈ విషయపై నెల్లిమర్ల పోలీసులకు సదరు లెంక రామానుజులు ఫిర్యాదు చెయ్యగా నెల్లిమర్ల పోలీసు కేసు నం. 33/2018 379 ఐపిసి మరియు సెక్షన్ 66(సి) ఆఫ్ ఐటి చట్టంగా

నమోదు చేసారు. పోలీసుల విచారణలో ఫిర్యాది తాను నెల్లిమర్ల ఎటిఎంలో నగదును తీసేందుకు ప్రయత్నించానని, ఆ సమయంలో కొంత మంది వ్యక్తులు ఎటిఎంలో ఉన్నారని, వారిపైన అనుమానం వ్యక్తం చేసారు. ఎస్పీ ఆదేశాలతో నెల్లిమర్ల ఎస్ఐ హెచ్. ఉపేంద్ర బ్యాంకు ఎటిఎంలో సిసి ఫుటేజ్‌లను పరిశీలించారు. సిసి ఫుటేజులో ఒక అజ్ఞాత వ్యక్తి రూ.10వేలను ఎటిఎం నుండి తీసినట్లుగా వెల్లడియ్యింది. అయితే, సదరు వ్యక్తి ఎవరోనన్న విషయం తెలియలేదు. సిసి ఫుటేజు అనుకున్నంతగా ఉపయోగపడకపోవడంతో పోలీసులు నిరాశ చెందారు. అయితే, సిసి కెమెరా ఫుటేజులో బ్యాంకు ఎటిఎం వెలుపుల ఒక ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసినట్లుగా గుర్తించిన నెల్లిమర్ల కానిస్టేబులు ఎం. వాసు, సదరు వాహనం నంబరును క్లోజప్‌లోకి వెళ్ళి పరిశీలించగా ఎపి 31ఎవై 6019గా పోలీసులు గుర్తించారు. సదరు వాహనం యజమాని గురించి కంప్యూటరు పరిజ్ఞానాన్ని ఉపయోగించి పరిశీలించగా, సదరు వాహనానికి 22.03.2018 దిన హెల్మెట్ లేనందుకుగాను ఈ.చలానా ద్వారా ఫైను కట్టినట్లుగా తెలిసింది. సదరు వ్యక్తి యొక్క ఈ చలానా ఫోటోను, ఎటిఎంలో సిసి ఫుటేజులోగల విజువల్స్‌తో సరిపోలడంతో నిందితుడ్ని పట్టుకోవడం జరిగింది. అంతేకాకుండా, పట్టుబడిన నిందితుడు ఇదే తరహా నేరాలను గుర్లలో ఒకటి, చీపురుపల్లిలో రెండు, నెల్లిమర్లలో ఏడు, కొత్తవలసలో ఒకటి, సాలూరులో ఒకటి, విజయనగరం 2వ పట్టణ పరిధిలో మరో రెండు (మొత్తం 14 నేరాలు) నేరాలకు పాల్పడినట్లుగా పోలీసు విచారణలో వెల్లడవ్వడంతో, నిందితుడు కటకటాలు పాలయ్యాడు. ఈ కేసులను ఛేధించుటలో విశేషమైన ప్రతిభ కనబర్చిన నెల్లిమర్ల ఎస్ఐ హెచ్. ఉపేంద్ర, కానిస్టేబులు ఎం.వాసులను జిల్లా ఎస్పీ జి. పాలరాజు తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి, ప్రోత్సాహకంగా నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేసారు.

# బాలబాలికలలో సృజనాత్మకతను పెంపొందించాలి




ఆలమూరు :- బాలబాలికలలో సృజనాత్మకమైన జ్ఞానాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఆలమూరు శ్రమ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక స్త్రీ శక్తి భవనంలో గురువారం "చైల్డ్ మేళా" నిర్వహించారు. మండల పరిధి 18 గ్రామాలలోని 36 బాల సంఘాల బాలబాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలకు ఆటలు, పాటలు, చిత్రలేఖనం, క్విజ్, డ్యాన్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో బడి మానేసిన పిల్లలను తిరిగి బడిలో చేర్పించటానికి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా బాల సంఘాలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో శ్రమ సంస్థ డైరెక్టర్ జిల్లెళ్ల శేషగిరిరావు, అంబేద్కర్, ప్రముఖ న్యాయవాది కె.భీమశంకరం, సామాజిక కార్యకర్త కె.రామకృష్ణ, కాండ్రేగుల కొండలరావు, శ్రమటీమ్ సభ్యులు, బాల సంఘాల ప్రతినిధులు బాలబాలికలు పాల్గొన్నారు.

# ఓటు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

## - తహశీల్దార్ పద్మావతి



ఆలమూరు :- అర్హులైన వారందరినీ ఓటర్లుగా నమోదు చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తహశీల్దార్ కె.పద్మావతి పిలుపు నిచ్చారు.

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఆమె మండల పరిధిలోని బూత్‌లెవెల్ సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు ఇంటింటికీ వెళ్ళి అర్హులైన వయోజనులను 18 సం॥లు వయస్సు నిండిన యువతీయువకులను ఫారం-6లో నమోదుచేసి ప్రతిరోజు యాక్షన్‌ప్లాన్‌ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దార్ పి.వి.ఎస్.ఆర్. కృష్ణమూర్తి, ఆర్.ఐ. ఎమ్.జానకిరాఘవ, జూ.అ. యమున, పోలింగ్ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# కవి సమయం

## మర్రిచెట్టు

ఊడలు నాటే మర్రిచెట్టులా!
ఎంతో ఘన చరిత్రగలది
కాంగ్రెస్‌పార్టీ
మహావృక్షంలా - వృక్షరాజు ఐ ఉంది
ఈ వృక్ష రాజుకు - చాపక్రింద నీరులా చేరి
అనతికాలంలో ప్రాంతీయ పార్టీలుగా వెలసిల్లే
రెండు నాలుకలతో మాట్లాడే నాగుపాములు
వాడి మీద, వీడు
వీడు మీద వాడు చాడీలు చెప్పుకొనే
దీపావళి టపాస్‌కాయలు
ఒక్కొక్క రాష్ట్రానికి
ఒక్కొక్క కళియుగరావణాసుడు గానో!
నరకాసురుడుగానో! తయారై
కాంగ్రెస్ ప్రగతిని - సుస్థిర స్థానాన్ని
భూస్థాపితం చెయ్యాలని చూస్తున్న
చీడపురుగులు
రాష్ట్రాన్ని - రంపపు కోతకోసి
మధ్య తరగతి కుటుంబీకులను
పీడించే - చండాలులు
వీరి మాటలు - చేష్టలు
విన్నా - కన్నా - చెడుగ ప్రవర్తించినా!
ప్రజాభిష్టంపై - భూస్థాపితం తథ్యం
ఈ సంక్షోభానికి కారకులెవ్వరు?
ఆ వెన్నుపోటు దారులెవ్వరు?
ఈ మధ్య తరగతి కుటుంబీకులను
ఆదుకున్న దెవ్వరు?
నువ్వేగదా! మర్రివిత్తువై ఇంతింతై
అంతై మర్రిచెట్టువై
నీ ఊడలు పెకిలించే నరకాసురులను
పధజర్పిన నాడే - నీ స్థానం - సుస్థిరం

**రచయిత**
**యల్.సిద్ధా**

# పంచాంగం

| మాసం : అధిక జ్యేష్ట ; తిథి : నవమి ఉ.8.25; ఉత్తరాభాద్ర రా.7.01; ఉ.శే.వ.5.40న | శుక్రవారం 08-06-2018 |
|---|---|

a **మేషం** : ఉద్యోగరీత్యా దూర ప్రయాణాలు చేయ వలసి వస్తుంది. ఇతరులకు వాహనం ఇవ్వడంవల్ల ఇబ్బందులను ఎదుర్కుంటారు. వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు తొలగిపోతాయి. వస్త్ర, బంగారం, వెండి ఫ్యాన్సీ వ్యాపా రాల్లో పోటీతత్వం అధికంగా ఉంటుంది.

b **వృషభం** : ఉద్యోగస్తులు, రాజకీయనాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. కానివేళలో ఇతరుల రాక ఇబ్బంది కలిగిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. ప్రముఖులతో పరిచయాలు వ్యాపకాలు అధికమవుతాయి. మిత్రులతో కలిసి షాపింగ్ చేస్తారు.

c **మిథునం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది జాగ్రత్త వహించండి. స్త్రీలకు అయిన వారి రాక సంతోషం కలిగిస్తుంది. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక, ఇసుక వ్యాపారులకు కలిసిరాగలదు. బ్యాంకు రుణాలు తీర్చడంతో పాటు కొంత రుణం తీసుకుంటారు. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు సమర్థంగా పరిష్కరిస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది. ఒక అవసరానికి ఉంచిన ధనం మరో ఖర్చుకు వినియోగించవలసి వస్తుంది. స్త్రీలు తేలికగా మోసపోయే ఆస్కారం కలదు. కాంట్రాక్టర్లకు, బిల్డర్లకు ఒత్తిడి, పనివారలతో చికాకులు తప్పవు..

e **సింహం** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయా ణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

f **కన్య** : స్త్రీలతో సంభాషించేటపుడు సంయమనం పాటించండి. ప్రయాణాల్లో అధిక శ్రమ ఎదుర్కొనక తప్పదు. ప్లీడర్లకు, ప్లీడర్ గుమస్తాలకు వృత్తిపరమైన చికాకులు తప్పవు. పోస్టల్, ఎల్.ఐ.సి, ఏజెంట్లకు పురోభివృద్ధి. వ్యవసాయ, తోటల రంగాల వారికి నూతన ఆలోచనలు స్ఫురిస్తాయి. ఖర్చులు అధికమవుతాయి.

g **తుల** : స్త్రీలతో కలహములు, అన్ని కార్యముల యందు విఘ్నవలు ఎదుర్కొంటారు. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటి పైనే శ్రద్ధ వహించండి. పత్రికా సిబ్బందికి వార్తల ప్రచురణలో పునరాలోచన మంచిది. ఏ వ్యక్తికీ అతి చనువు ఇవ్వటం మంచిది కాదు. రుణాలు, పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తారు.

h **వృశ్చికం** : కుటుంబ అవసరాలకు, మీ సంతానం కోసం ఫీజులు, బిల్లులవు చెల్లిస్తారు. వృత్తుల్లో వారికి గుర్తింపు లభిస్తుంది. ముక్కుసూటిగా పోయే మీ తీరు ఇబ్బందులకు దారితీస్తుంది. ప్రింటింగ్, స్టేషనరీ రంగంలోని వారికి పనివారలతో చికాకులను ఎదుర్కుంటారు.

i **ధనుస్సు** : ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బంధువులకు పెద్దమొత్తంలో ధనసహాయం చేయునపుడు పునరాలోచన అవసరం. దైవ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

j **మకరం** :ఉపాధ్యాయులకు నూతన వాతావరణం, పరిస్థితులు ఆందోళన కలిగిస్తాయి. సంఘంలో పలుకుబడి గల వ్యక్తుల సహకారంతో మీ పనులు సానుకూలమవుతాయి. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి.యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

k **కుంభం** : స్త్రీలు చీటికి, మాటికి అసహనం, చికాకులు అధికమవుతాయి. అయిన వారిని, ఆప్తులనువిందు భోజనానికి ఆహ్వానిస్తారు. ఆకస్మిక ప్రయాణాలు వాయిదాపడతాయి. బ్యాం కులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్థిరాస్తుల కొనుగోలు యత్నాలు అను కూలిస్తాయి.ఇతరుల విషయాల్లో అతిగా వ్యవహరించటం వల్ల మాటపడక తప్పదు. మీ ఏమరుపాటుతనం, హడావుడి వల్ల వస్తువులు చేజార్చు కుంటారు. వ్యాపారాల్లో కొత్త కొత్త పథకాలతో కొనుగోలు దారు లను ఆకట్టు కుంటారు.

L **మీనం** : ప్రతి చిన్న విషయానికి ఇతరులపై ఆధారపడటం మంచిది కాదు. ప్రైవేటు సంస్థలలోని వారికి యాజమాన్యంతో ఏకీభావం లోపిస్తుంది. భార్య, భర్తల మధ్య మనస్పర్థలు సమసిపోతాయి. వైద్యరంగాల్లోనివారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం. ఇసుక, భవన నిర్మాణ కాంట్రాక్టర్లకు ఆటుపోట్లు తప్పవు.

## మండలంలో 720 కొత్త ఫించన్లు మంజూరు

ఆలమూరు :- ఆలమూరు మండలానికి కొత్తగా 720 ఫించన్లు మంజూరైనట్లు ఎంపిడిఓ నాతి బుజ్జి తెలిపారు. మరొక 7గురికి సాంకేతిక కారణాలు వలన మంజూరు కాలేదని, వాటి వివరాలను తిరిగి ప్రభుత్వానికి పంపిస్తున్నట్లు త్వరలో అవికూడా మంజూరు కాబడతాయని ఆమె తెలిపారు. మంజూరు పత్రాలను శుక్రవారం చెముడులంక గ్రామంలో జరిగే కార్యక్రమంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం చేతులమీదుగా అందజేస్తారని ఆమె అన్నారు. లబ్ధిదారులుకు ఫించను సొమ్ము రెండు మూడు రోజులలో ఆయా గ్రామపంచాయితీల వద్ద పంపిణీ చేయబడుతుందని ఎంపిడిఓ బుజ్జి తెలిపారు.




అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా తమకు స్టైఫండ్‌ను ఇవ్వాలని కోరుతూ కెజిహెచ్ ముందు సమ్మెకు దిగిన 20 మంది సూపర్ స్పెషాలిటీ విభాగానికి చెందిన జూనియర్ డాక్టర్లు.

# హనీప్రీత్‌కు ఎదురు దెబ్బ



పంచకుల : డేరా సచ్చా సౌద అధినేత గుర్మీత్ రామ్ రహీం దత్త పుత్రిక హనీప్రీత్ ఇన్సాన్‌కు పంచకుల సెషన్స్ కోర్టు ఝలక్ ఇచ్చింది. బెయిలు కోసం ఆమె చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది. గత ఏడాది పంజాబ్, హర్యానాల్లో జరిగిన హింసాత్మక సంఘటనల కేసులో ఆమె ప్రస్తుతం జైలులో ఉన్న సంగతి తెలిసిందే. రామ్ రహీంను గత ఏడాది ఆగస్టు 25న అరెస్టు చేసిన తర్వాత పెద్ద ఎత్తున హింస చెలరేగింది. ఈ హింసను హనీప్రీత్ ప్రేరేపించారని పోలీసులు ఆరోపించారు. మొదట్లో ఆమె తన తప్పును అంగీకరించారు. కానీ ఆ తర్వాత తన వాంగ్మూలాన్ని వెనుకకు తీసుకుని, తనను ఈ కేసులో అనవసరంగా ఇరికిస్తున్నారని ఆరోపించారు. తాను ఏ తప్పు, నేరం చేయకపోయినప్పటికీ 245 రోజుల నుంచి కటకటాల వెనుక గడిపానని ఆమె తన బెయిలు పిటిషన్‌లో తెలిపారు. తాను మహిళను కాబట్టి, తనకు బెయిలు మంజూరు చేయాలని కోరారు. పంచకుల హింసాత్మక సంఘటనల కేసులో తనను అనవసరంగా, బలవంతంగా ఇరికించారని ఆరోపించారు. ఈ సంఘటనల్లో తన పాత్ర ఏమీ లేదన్నారు.

## గ్రంధాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



అచ్యుతాపురం: విద్యార్థులు గ్రంధాలయాన్ని ఉపయోగించుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎస్ఐడి.దీనబంధు అన్నారు. గురువారం స్థానిక శాఖ గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆటలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, మానవ సంబంధాలు పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. గ్రంధాలయాధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ 45రోజుల శిక్షణా శిబిరంలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా అన్ని విషయాలు నేర్చుకున్నారన్నారు. అనంతరం శిబిరంలో నిర్వహించిన ఆటలు, వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం వంటి పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాకాలేజి కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు, ఉపాధ్యాయులు సన్యాసిరావు, అప్పలనాయుడు, డానియల్, మూర్తి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి

భీమునిపట్నం : పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనీ భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి అన్నారు. నవనిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా మండలం లోని తాళ్ళవలస, తాటితూరు గ్రామాలలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను ప్రతీ తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ లలో చదివించాలనీ అన్నారు. అంగన్వాడీ లో పిల్లలకు పౌష్టికాహారం అందిస్తుండడమే కాకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువు తోపాటు విద్య,పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో కె.హరిప్రసాదరావు,జడ్పీటీసీ సరగడ అప్పారావు, మండల తెదేపా అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, ఇన్ ఛార్జ్ తహశీల్దార్ త్రినాథ్, ఐసిడిఎస్ పివో వెంకటేశ్వరి, డీ.ఈ సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది



భీమునిపట్నం : మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలనే ఉద్దేశ్యం తోనే ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప కలెక్టర్ జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. స్థానిక తోటవీధి,ఎగువపేట సామాజిక భవనం లో భీమిలి జోనల్ కమీషనర్ బి.సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన నవనిర్మాణ దీక్ష కార్యక్రమానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలనే ఉద్దేశ్యంతోనే టీడీపీ ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం అనంతరం కొత్త ఫించన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి చెక్కును పంపిణీ చేశారు.అలాగే మౌలిక సదుపాయాలు మెరుగు అయిన జీవనం విషయం పై చర్చించారు ఇంకా ఈ కార్యక్రమంలో భీమిలి,తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, కొప్పల రమేష్ వి.ఆర్ ఓ మంత్రిప్రగడ వీర్రాజు టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపిల్లి యోగీశ్వర్రావు, మారోజు సంజీవ్ కుమార్, డెక్కన్ శ్రీను,గిడుతూరి శ్రీనివాసరావు,దాసరి వెంకటేష్ జి.పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా 9న రాస్తారోకో

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులను తగ్గించాలని డిమాండ్




విశాఖపట్నం : పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపునకు నిరసనగా ఈ నెల 9న రాష్ట్ర పిలుపులో బగంగా విశాఖ నగరం లో రాస్తారోకో చేయాలని వామపక్షపార్టీలు సమావేశం లో పిలుపునిచ్చింది. డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న పన్నులను సగానికి సగం తగ్గించాలని సమావేశం డిమాండ్ చేసింది. సిపిఎం నగర కార్యదర్శి డా॥ బి గంగారావు మాట్లాడుతూ పెట్రోల్ అసలు ధర కన్నా పన్నులే ఎక్కువగా ఉందన్నారు. పెట్రోల్ అసలు ధర రూ. 38 కాగా, పన్నులు రూ. 48, డీజిల్ అసలు ధర రూ. 41 ఉండగా పన్నులు రూ. 35 కావడం ఘోరమన్నారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, తెలంగాణాలో కన్నా ఎపిలో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు డి మర్కెండేయులు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్‌పై ఎక్సైజ్ పన్ను 105 శాతం, డీజిల్‌పై 335 శాతం పెరిగిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర తగ్గినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు పెంచడంవల్ల వినియోగదారులకు పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గలేదన్నారు. ఎస్‌యుసిఐ నాయకులు ఎస్ గోవింద రాజులు మాట్లాడుతూ పెట్రో ధరల పెంపునకు నిరసనగా ఈ నెల 9న ఉదయం గం 10 నుంచి 11 వరకు నగర వ్యాప్తంగా జరుగు రాస్తారోకొలో పాల్గోనాలని పిలుపునిచ్చారు. సిపిఐన్యూడెమెక్రాసి రాష్ట్ర సహాయ నాయకులు కొండయ్యగారు మాటాడుతూ మనకన్నా వెనుకబడిన దేశాల్లో కూడా లీటర్ పెట్రోల్ ధర రూ. 40 లోపే ఉండగా, మన దేశంలో మాత్రం రూ. 84 ఉందన్నారు. మోడీ సర్కారు లీటర్‌కు ఒక్క పైసా తగ్గిస్తే కేరళలో పినరాయ్ విజయన ప్రభుత్వం రూపాయి తగ్గించిందన్నారు. ప్రజల ప్రయోజనాలపట్ల వామపక్షాల చిత్తశుద్ధికి అది నిదర్శనమన్నారు.

కావున ఈ నెల 9న జరుగు విశాఖ నగరం లో రాస్తారోకో కార్యక్రమములో ప్రజలు,వాహనదారులు, ప్రజా సంఘాలు, లారీ ఓనర్స్, ట్యాక్సీ ఓనర్స్, పెట్రోల్ బంక్ డీలర్స్ ట్యాక్స్ పేయర్స్ కన్స్యూమర్ ఫోర్ అసోసియేషన్ వినియోగదారులు, ఆటో, ముఠా కార్మికసంఘాలు తదితరులందరు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

## డాక్టర్ పద్మశ్రీని వెంటనే అరెస్టు చేయాలి

### రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాలు డిమాండ్



విశాఖపట్నం: దళిత మహిళ నాగలక్ష్మిని మోసగించి, అక్రమంగా సరోగసీ చేసిన డాక్టర్ పద్మశ్రీని వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. వీజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం సరోగసీ పై జరుగుతున్న అక్రమాలు, ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలపై మహిళ సంఘాలు, దళిత సంఘాలు, ప్రజా సంఘాలతో చర్చించేందుకు పిఓడబ్ల్యూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ సరోగసీ బాధితురాలు నాగలక్ష్మి విష యంలో పూర్తిగా ఐసీఎంఆర్ గైడ్‌లైన్స్‌ను ఉల్లం ఘించారని, ఐసీఎంఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం కమర్షియల్ సరోగసీకి అనుమతి లేదని తక్షణమే ఈ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సరోగసీలో కమర్షియల్ దృక్పథం వుండకూడదన్నప్పటికి ఇంత పెద్ద మొత్తంలో మోసాలకు పాల్పడుతున్న ఆసుపత్రిలపై చర్యలు తీసుకోవ డంలో ప్రభుత్వం వైఫల్యం చెందాయని మండిపడ్డారు. ఈ విషయాలన్నింటిపై పోలీసులకు అధికారులకు స్టేట్‌మెంట్ అంది నప్పటికి పద్మశ్రీపై ఇంకా చర్యలు తీసుకోకపోవటం దారుణ మన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రాములు బాధితు రాలు నాగలక్ష్మికి ప్రకటించిన సహాయ చర్యల్ని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు, పీఓడబ్ల్యూ. లక్ష్మి, ఎస్.వెంకటలక్ష్మి, ఇందిరా, ఎ.విమల, మాధవి, వజ్జిపర్తి శ్రీనివాసరావు, ఐఎఫ్‌టీయూ వెంకటేశ్వర్లు, సీపీఐ మార్కండేయులు, ఎస్.వి.రమణ, రవి తదితరులు పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులో పాల్గొన్న దొరైస్వామి



అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతా పురంలో ఉన్న మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బ్రాండిక్స్ ఇండియా పార్ట్‌నర్ దొరైస్వామి పాల్గొన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొనడం చాలా ఆనందంగా వుందని దొరైస్వామి అన్నారు. అనంతరం బ్రాండిక్స్ నుండి మసీదు కొరకు రూ.2 లక్షలు విరాళం దొరైస్వామి అందజేశారు.

## 72వ వార్డు సింహాచలంలో వికలాంగులకు పెన్షన్ అందజేత



సింహాచలం : 72వ వార్డు సింహాచలం మానవ వనరులు శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు మరియు పెందుర్తి ఎం ఎల్ ఏ బండారు సత్యనారాయణ శాంక్షన్ చేసిన వికలాంగుల పెన్షన్ ను గురువారం నాడు సింహాచలం జీవీఎంసీ ఆఫీస్ లో టిడిపి జిల్లా అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ మరియు 72 వ వార్డు ప్రెశిడెంట్ పిసిని వరహా నరసింహం హజరై 30 మంది వికలాంగులకు పెన్షన్ అందజేశారు ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు లొడగల లక్ష్మి మేకా కాసు గోపాల్ నరావాల అప్పారావు టిడిపి నాయకులు లంక సత్తిబాబు మజ్జి సూరిబాబు గుసి డి శంకరరావు రౌతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చంద్రన్న బీమా అందజేత




సింహాచలం : 72 వార్డు పరిధి సాయినగర్ లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన గొడ్డు తులసీకుమార్ కుటుంబాన్ని మంత్రి వర్యులు గంటా శ్రీనివసరావు మరియు భీమిలి నియోజకవర్గ ఇంచార్జి చిక్కాల విజయ్ బాబు ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకులు జిల్లా అర్బన్ ఉపాధ్యక్షులు పాశర్ల ప్రసాద్ టిడిపి నాయకులు కో ఆపరేటివ్ బ్యాంక్ ప్రెశిడెంట్ కర్రి స్వామి 72 వ వార్డు ప్రెశిడెంట్ పిసిని వరహా నరసింహం తదితర నాయకులు బాధిత కుటుంబాన్ని పరమార్శించి చంద్రన్న భీమా క్రింద 5 వేల రూపాయలను మృతుని భార్య వరలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు నరావాల అప్పారావు మేకా కాసు గోపాల్ కొలుసు రామరావు తదితరులు పాల్గొన్నారు.



**అనంతగిరి : మండలంలోని కొత్తూరు పంచాయతీలో గురువారం సర్పంచ్ దుడ్డుసోములు ఆద్యక్షతన కృష్ణాపురం గ్రామంలో నవనిర్మాణ దీక్ష జరిగినది ఈకార్యక్రమములో బాగంగా ఎంపీపి పైడి తల్లి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను కాంగ్రెస్ బిజెపి కలసి ఎలా విభజించారు కట్టుబట్టలతో మనల్ని పంపించారు అనుభవజ్ఞులు చంద్రబాబు నాయుడు కనుక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమములో అనంతగిరి తహశీల్దార్ లింగయ్య ఉపాధ్యాయులు నాగేశ్వరరావు అర్జాపుదేవుడు పాల్గొన్నారు.**

## గెడ్డల శుభ్రతకు చర్యలు



కంచరపాలెం: కొలనీలకు అనుసంధానమై ప్రధాన గెడ్డల శుభ్రతకు జీవీఎంసీ జోన్ -4 అదికారులు చర్యలు చేపట్టారు. ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిధి జాకీర్ హుస్సేన్ నగర్ సేవమార్గం కు అనుకోని ఉన్న గెడ్డ లో పేరుకు పోయిన వ్యర్థాలను గురువారం ఉదయం కాంట్రాక్ట్ కార్మికులతో తొలగించారు. కార్యక్రమాన్ని జీవీఎంసీ వర్క్స్ ఎఈ గుప్తా పర్యవేక్షించారు.



**ఫలించిన గిరిజన సంఘం పోరాటం దిగివచ్చిన బీపిఎం 2017 సంవత్సరానికి సంబంధించి లంగు పర్తి పంచాయతీ కుంబర్తి దీంసలవస గ్రామాల ఉపాధి హామీ పథకం కూలీలకు అందాల్సిన లక్ష 150 వేల రూపాయలు గిరిజన సంఘం ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో గంగరాజు మొసియ కొండలరావు బీపిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు**

## నర్సీపట్నం -మాడుగుల బస్సు పునరుద్ధరణ

నర్సీపట్నం : నర్సీపట్నం నుండి మాడుగుల వెళ్లే బస్సును పునరుద్ధరించినట్టు నర్సీపట్నం ఆర్టీసి డిపో మేనేజర్ సూర్యపవన్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు డిపో నుంచి మాడుగులకు ఉదయం 6.15 గంటలకు, సాయంత్రం 4.10 గంటలకు సర్వీసులు నడపనున్నట్లు చెప్పారు. అలాగే మాడుగులలో ఉదయం 8.30 గంటలకు, సాయంత్రం 6.30 గంటలకు బస్సు ఉంటుందన్నారు. విద్యార్థులకు గతంలో మాదిరి కాకుండా ఈ ఏడాది నుంచి బస్ పాసులు మూడు నెలలు వరకు అందిస్తున్నట్లు తెలిపారు.

## 74 రోజుకు చేరిన రిలే నిరసన

యలమంచిలి రూరల్ : ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ యలమంచిలి టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆడారి ఆనందరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు గురువారంతో 74వ రోజుకు చేరింది. ప్రతీ రోజూ దీక్షలను పలుసంఘాల వారు మద్దతు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొఠారు సాంబ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఆడారి శ్రీధర్, టీడీపీ బిసి సంఘం జిల్లా ప్రతినిధి మళ్ల కొండబాబు, కౌన్సిలర్ చంద్రరావు, మళ్ల శైలజ, నేతలు మళ్ల జగన్, భూలక్ష్మి, కె.విజయలక్ష్మి ఉన్నారు.

## రూ.10లక్షలతో పార్కు అభివృద్ధి

నాతవరం : నాతవరం తాండవ రోడ్డును అనుకున్న ఉన్న అంకంరెడ్డి వారి చెరువును రూ.10లక్షలతో పార్కుగా అభివృద్ధి చేయనున్నట్లు తాండవ డిఈ రాజేంద్రకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాండవ జలాశయంలో నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి 364 అడుగులు ఉందన్నారు. గత ఏడాది కూడా ఇదే సమయానికి అంతే నీటిమట్టం ఉందన్నారు.

ఇప్పుడుతున్న నిల్వ నిల్వలు ఖరీఫ్‌లో ఆయకట్టుకు 40 రోజులు మాత్రమే సరిపోతాయని చెప్పారు.

## దళిత ఆదివాసీ సమ్మేళనం జయప్రదం చేయాలి

రోలుగుంట : దళిత ఆదివాసీల సమ్మేళనంను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు ఈరెల్లి చిరంజీవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దళిత ఆదివాసీల సమ్మేళనం జూన్ 8 నుండి 10వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తామన్నారు. ఈ మధ్య కాలంలో దళితులపై గిరిజనులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ సమ్మేళనంకు ముఖ్య అతిధులుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్, కంచే ఐలయ్య, తమ్మినేని వీరభద్రరావు, ప్రజాగాయకులు గద్దర్, సీనినటుడు ఆర్.నారాయణమూర్తి, మాజీ ఎంపి మిడియం బాబురావు, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పాల్గొంటారన్నారు.

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉచిత విద్య

రావికమతం : మండల కేంద్రంలోని సిద్దార్థ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వసతితో కూడిన ఉచిత విద్య భోజనం అందించనున్నట్లు స్కూల్ కరస్పాండెంట్ ఆర్.పరమేష్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో తమ పాఠశాల ఉత్తమమైందిగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. పాఠశాలలో చదువుకోవడానికి ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 1, 3, 5, 8 తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

## పేదల అభ్యున్నతికి తెదేపా

భీమునిపట్నం : పేదల అభ్యున్నతి కి తెదేపా పాటుపడుతుందనీ పట్టణ టీడీపీ అధ్యక్షులు కొప్పలరమేష్ అన్నారు. స్థానిక వెల్ఫేర్ సెంటర్,సరస్వతి ఎయిడెడ్ పాఠశాల లలోను నవనిర్మాణ దీక్షలో భాగంగా ఫించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేని ఫించన్లు టీడీపీ ప్రభుత్వం రూ.1000 ఇస్తుందనీ అన్నారు. ఇంక ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తమ్మిన సూరిబాబు, చిలకా నర్సింగరావు, కోసూరి రాంబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవ్వ వెంకటరావు, కొప్పల కృష్ణ,ఆర్. ఐ.రాజు, బిల్ కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు.


**రేషన్‌కార్డు పడిపోయినది**

యానాం పరంపేటకు చెందిన కోడూరి ధర్మరాజు, S/o.వెంకటరత్నంకు చెందిన రేషన్ కార్డు నెం 66664405 పడి పోయినది. మే 28వ తేదీన పరంపేట నుండి ఆఫీసు పని నిమిత్తం యానాం వస్తుండగా కురసంపేట ప్రధాన రోడ్డు మార్గంలో రేషన్ కార్డు పడి పోయినది. ఇది ఎవరికయినా దొరికిన యెడల ఈ క్రింది చిరునామాకు తెలియగోరుతున్నాము.

కోడూరి ధర్మరాజు
S/o. వెంకటరత్నం,
డోర్ నెం: 6-6-034,
పరంపేట, యానాం.
సెల్ నెంబర్ : 9618045623

**డాక్యుమెంట్స్ పడిపోయినవి**

తమరాన సన్యాసినాయుడు అను నేను 22-5-2018 తేదీన పద్మనాభం నుండి అనంతవరం ఆటోలో వస్తుండగా నాయొక్క డాక్యుమెంట్స్ పడిపోయినవి.
**Document No.1296/2010**
ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయవలెను.

తమరాన సన్యాసినాయుడు
S/o. లేటు టి. సింహాచలం
అనంతవరం,
పద్మనాభం మండలం
విశాఖపట్నం జిల్లా


**IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE::: AT VISAKHAPATNAM.**
**A.S.No.166 of 2012**

**Between:**
**Pecheti Sree Bhavani & 2 others ...Appellants**
**And:**
**P.Venkata Rao & 5 others ...Respondents**
**To**
**Gunnabatula Prakash Rao, S/o.(late) Satya Rao, Hindu, Aged about 54 years, resident of Avasomavaram Village, Hamsavaram Hamlet, Stanikarla Kaluva, Kondakarla post, Achutapuram Mandalam, Visakhapatnam District.**
**...Respondent No.6**

**NOTICE**

Take notice that the above named Appellants has filed the above appeal against the Respondent No.6 to allow this appeal with costs throughout and set aside the Decree and Judgement dated 06-10-2010 passed in O.S.No.1549 of 2005 on the file of Honourable V Additional Senior Civil Judge Court, Visakhapatnam. As such you are hereby summoned to appear in the above Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above as on **22-06-2018 at about 10-30A.M.,** in default of your appearance on that day the as will be heard and determined in your absence as per law.

Visakhapatnam,
Date:04-06-2018


**N.Shiva Raja Kumar,**
**Advocate, D.No.17-1-24,**
**Maharanipeta, Visakhapatnam.**

# చిత్రభాను



# కాలా

## రివ్యూ



ఎల్లలు లేని కథానాయకుడు రజనీకాంత్. ఆయన నుంచి సినిమా వస్తోందంటే.. అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. తమిళంతో పాటు, తెలుగులోనూ మంచి క్రేజ్ ఉన్న రజనీ.. తనదైన స్టైల్, మేనరిజమ్స్ అలరిస్తుంటారు. దాదాపు రెండేళ్ల తర్వాత ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'కాలా'. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన 'కబాలి' బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశ పరిచింది. అయితే, అదే దర్శకుడితో 'కాలా' తీసి అందరినీ ఆశ్చర్యపరిచారు రజనీ. త్వరలో రాజకీయంగా ముందుకు సాగాలనుకుంటున్న రజనీకి 'కాలా' హెల్ప్ చేసేలా ఉందా? రెండోసారి రజనీ పెట్టుకున్న నమ్మకాన్నిదర్శకుడు పా.రంజిత్ నిలబెట్టుకున్నాడా?

కథేంటంటే: ముంబయిలోని ధారావి అనే మురికి వాడలో జరిగే కథ ఇది. ఆ మురికివాడకు నాయకుడు కరికాలన్.. కాలా(రజనీకాంత్). హరిదాదా(నానా పాటేకర్) ఒక రాజకీయ నాయకుడు. తన అధికార బలంతో, కుట్రలు, కుతంత్రాలతో ఆ మురికివాడను హస్తగతం చేసుకోవాలని ప్రయత్నిస్తుంటాడు. కానీ, ప్రతిసారీ కాలా అడ్డుకుంటాడు. హరిదాదా కుట్రల్లో కాలా కుటుంబం ఎలా నాశనమైపోయింది? హరిదాదా చేతుల్లోకి ధారావి వెళ్లకుండా కాలా ఏం చేశాడు? అన్నదే కథ.



ఎలా ఉందంటే: నేల మా హక్కు అనే కాన్సెప్ట్ చుట్టూ సాగే కథ ఇది. భూమి ప్రాధాన్యం, భూమిని లాక్కోవడానికి పెత్తందారులు చేసే కుట్రలు, కుతంత్రాలను టైటిల్స్‌లోనే చెప్పి, ఈ కథ గమనం ఎలా సాగబోతోందో ముందే క్లూ ఇచ్చేశాడు దర్శకుడు. ధారావి మురికివాడలోని ప్రజల కష్టాలు, ఆ మట్టిపై వాళ్లకున్న మమకారం వాటికోసం జరిగే పోరాటం తెరపైకి తీసుకురాగలిగాడు దర్శకుడు. రజనీకాంత్ నుంచి కోరుకునే హీరోయిజం, రొమాంటిక్ సన్నివేశాలు, డైలాగ్‌లు దాంతో పాటు ఓ సామాజిక సమస్య.. వీటన్నంటినీ వరుస క్రమంలో పేర్చుకుంటూ సన్నివేశాలను రాసుకున్నాడు. కాలా- చిట్టెమ్మ(హుమా ఖురేషి)ల మధ్య నడిచిన లవ్‌ట్రాక్ కథకు కాస్త దూరంగా సాగినా, రజనీ అభిమానులకు నచ్చుతుంది. విశ్రాంతి ముందు ఘట్టంలో నానా పాటేకర్-రజనీ మధ్య సాగే సన్నివేశం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అలాంటి మరో రెండు మూడు సన్నివేశాలు ఉండుంటే 'కాలా' కచ్చితంగా అభిమానులను మురిపించేది. కానీ, రజనీ హీరోయిజానికి, ఆయన నుంచి ప్రేక్షకులు కోరుకునే అంశాలకు ఈ కథ-కథనం కాస్త దూరంగా సాగాయి. కథనంలో వేగం లేకపోవడం లోపంగా కనిపిస్తుంది. నానా పాటేకర్‌లాంటి నటుడు ఉన్నప్పుడు ఆ పాత్రను దర్శకుడు ఇంకా బాగా ఉపయోగించుకోవాల్సింది. రజనీ-నానాపాటేకర్‌ల మధ్య సాగే సన్నివేశాలు రెండు, మూడు ఉంటాయంతే, కానీ, వాటిని తెరకెక్కించిన తీరు ఆకట్టుకుంటుంది.

ద్వితీయార్ధం మొత్తం ధారావి చుట్టూనే తిరుగుతుంది. ఎమోషన్స్ పండించే ఆస్కారం ఉన్నా, అలాంటి సన్నివేశాలను దర్శకుడు రాసుకున్నా, వాటిని అంత ప్రతిభావంతంగా తెరకెక్కించలేకపోయాడు. చాలా సార్లు రజనీ తాలుకు హీరోయిజం కుంచించుకుపోయినట్లు కనిపిస్తుంది. అది అభిమానులను కాస్త నిరాశ పరుస్తుంది. ఏ పాత్రా తెలుగు నేటివిటీకి దగ్గరగా ఉండదు. పోరాట సన్నివేశాలను తీర్చిదిద్దిన విధానంలో మాత్రం దర్శకుడు, సాంకేతిక నిపుణుల ప్రతిభ కనపడుతుంది. రజనీలాంటి కథానాయకుడు ఉన్నప్పుడు బలమైన కథ, కథనాలు ఉండాలి. అవి ఓ మాదిరిగా ఉన్నా, రజనీ తన హీరోయిజంతో లాక్కొచ్చేయగలడు. కానీ, రజనీని మాత్రమే నమ్ముకొని 'కబాలి'ని తెరకెక్కించాడు పా.రంజిత్. మరోసారి అదే తప్పును చేసినట్లు అనిపిస్తుంది. రజనీకాంత్ తప్ప మరో ఆకట్టుకునే అంశం ఏదీ లేకపోవడం కాలాకు శాపంగా మారింది.

ఎవరెలా చేశారంటే: రజనీకాంత్ సినిమా అంటే కేవలం ఆయనను చూడటానికి మాత్రమే థియేటర్‌కు వస్తారు అభిమానులు. ఆ విషయం పా.రంజిత్‌కు బాగా తెలుసు. అయితే, రజనీకాంత్‌ను కూడా సరిగా ఉపయోగించుకోలేదేమోన్న భావన కలుగుతుంది. సినిమా ప్రారంభమైన చాలా సేపటివరకూ రజనీకి సరైన డైలాగ్‌లు ఇవ్వలేదు. అయితే, కథ నడుస్తున్న కొద్దీ, రజనీపాత్రను కొంచెం కొంచెం పెంచుకుంటూ పోయాడు. కాలాగా విశ్వరూపం అక్కడక్కడా కొన్ని సన్నివేశాల్లో కనిపిస్తుంది. ఆ అవకాశం వచ్చినప్పుడల్లా రజనీ తన ఛార్మ్‌ను చూపించాడు. రజనీ తర్వాత అంత ప్రాధాన్యం ఉన్న పాత్ర నానాపాటేకర్‌ది. ఆ పాత్రకు ఆయనను తీసుకోవడం రంజిత్ చేసిన తెలివైన పని. నానా పాటేకర్ కనిపించినప్పుడల్లా తెరపై ఓ గాంభీర్యం కనిపిస్తుంది. రజనీ నానా పాటేకర్‌లను ఒకేసారి చూస్తే రెండు సింహాలు వేటకు దిగినట్లు అనిపిస్తాయి. అయితే, అలాంటి సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఈశ్వరీరావు, హుమా ఖురేషి, సముద్రఖని వీరంతా తమ పాత్ర పరిధి మేరకు రాణించారు. మిగతా వాళ్లెవరూ తెలుగు ప్రేక్షకులు గుర్తుపట్టే నటులు కాదు. సంతోష్ నారాయణ్ మరోసారి 'కబాలి' థీమ్‌ను ఫాలో అయిపోయాడు. తన నేపథ్య సంగీతంలో పాటల్లో 'కబాలి' ఛాయలు కనిపిస్తాయి. ధారావి అనే ఒక మురికివాడను సెట్‌గా రూపొందించి ఆశ్చర్యపరిచాడు కళా దర్శకుడు. అది ఒక మురికివాడ కాదు సెట్ అన్న విషయాన్ని మనకు తెలియకుండా మాయ చేశాడు. కెమెరా వర్క్ ఆకట్టుకుంటుంది. విశ్రాంతి ముందు వచ్చే యాక్షన్ ఎపిసోడ్ కూడా అభిమానులకు నచ్చుతుంది. పా.రంజిత్ కథకుడిగా మరోసారి తడబడ్డాడు. రజనీకి సరిపోని కథలో రజనీని నిలబెట్టే ప్రయత్నం చేసి, మరోసారి అభిమానులకు కాస్త చేదు గుళికనే ఇచ్చాడని చెప్పాలి.

# మౌలిక సదుపాయాల కల్పన తోనే రాష్ట్రాభివృద్ధి

**60వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో మౌలిక వసతులు కల్పించాం**
**- రాష్ట్ర మంత్రి సుజయక్రిష్ణ**



విజయనగరం : మౌలిక సదుపాయాల కల్పన తోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర భూగర్భ గనుల శాఖామాత్యులు ఆర్ వి సుజయ్ కృష్ణ రంగారావు పేర్కొన్నారు. గురువారం జామి మండలం కుమరాం గ్రామంలో నిర్వహించిన నవనిర్మాణ దీక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 60వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ నిధులతో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు సిసి రోడ్లు, డ్రైన్లు, పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, పాఠశాలల కాంపౌండ్ వాల్స్ మొక్కలు నాటడం తదితర మౌలికసదుపాయాలు కల్పించామన్నారు. ఒక్క కుమరాం గ్రామంలోనే మూడు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు మంజూరు చేశామని, పట్టణాలలోని సదుపాయాలకు దీటుగా గ్రామాలలో కూడా మౌలిక వసతులు కల్పించాలని వివరించారు. జిల్లాలో ప్రతీ గ్రామం నుండి తారు రోడ్డు ఏర్పాటుచేసే దిశగా చర్యలు తీసుకున్నామని, భవిష్యత్లో తారురోడ్లు లేని గ్రామం ఉండని విధంగా తీర్చి దిద్దుతామన్నారు. అదేవిధంగా గ్రామాలలో సైతం ఇంటింటి కుళాయిలు ఏర్పాటుచేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గజపతినగరం నియోజకవర్గ పరిధిలో 55 కోట్ల రూపాయలకుపైగా ఖర్చుచేసి రోడ్లు నిర్మించామన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎన్నో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, కేంద్ర సహకారం లేనప్పటికీ, గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. శతశాతం అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందని వివరించారు. మౌలిక సదుపాయాలు కల్పించి పరిశ్రమల ఏర్పాటుకు తగుచర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి మేరకు గ్రామంలో వివిధ పనులకు ఉపయోగపడే విధంగా రచ్చబండను

మంత్రి మంజూరు చేశారు. అదేవిధంగా సేద్యానికి అవసరమైన నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించడానికి గల అవకాశాలను పరిశీలించాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి గ్రామాల నుండే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అందరి సహకారంతో గ్రామాన్ని తద్వారా మండలాన్ని జిల్లాని అభివృద్ధి చేయాలని తద్వారా రాష్ట్రాభివృద్ధికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లలిత డ్వాక్రా సంఘానికి 5 లక్షల రూపాయలు బ్యాంకు లింకేజిని అందించారు. సహజ మరణం చెందిన వ్యక్తి వారసురాలుకు చంద్రన్న బీమా పథకం క్రింద రెండు లక్షల రూపాయలను మంత్రి అందజేశారు. అదేవిధంగా గ్రామంలో లబ్ధిదారులకు రూ.1.50 లక్షల సబ్సిడీతో నిర్మించిన గృహాలను మంత్రి అందజేశారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ హరిజవహర్లాల్ మాట్లాడుతూ కుమరాం గ్రామం బాగుందని గ్రామంలో చాలా కార్యక్రమాలు చేశారని అయినప్పటికీ మిగిలిఉన్న కార్యక్రమాలు గుర్తించడానికి నవనిర్మాణ దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ప్రతి ఏడాది జన్మభూమి నవనిర్మాణదీక్ష కార్యక్రమాలద్వారా గ్రామాల రూపురేఖలు మారిపోయాయని, మెరుగైన జీవన విధానం అలవాటు పడ్డారని కలెక్టర్ తెలిపారు. ఓడిఎఫ్ కు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ వేతనాలను సకాలంలో అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా కొంతమంది రైతులకు రుణమాఫీ అందలేదని ఫిర్యాదులు ఉన్న నేపద్యంలో అటువంటి వారికోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో రుణమాఫీ లభించని 1296 మంది రుణమాఫీ క్లైయిములకు దరఖాస్తులు అందజేయగా 596 మంది అర్హులుగా గుర్తించి 1.05 కోట్ల రూపాయలు రుణమాఫీ అందించడం జరిగిందని తెలిపారు. అవినీతి లేకుండా పారదర్శకశీగా కార్యక్రమాలు జరగటానికి ప్రజలు బాధ్యత వహించాలని కలెక్టర్ కోరారు. పింఛన్లు పొందలేని వారు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది అన్నారు. చంద్రన్న పెళ్లి కానుక, చంద్రన్నబీమా లాంటి కార్యక్రమాలను అర్హులు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శరద్ యాదవ్‌కు సుప్రీంకోర్టు ఝలక్



న్యూఢిల్లీ : జనతాదళ్ యునైటెడ్ మాజీ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు శరద్ యాదవ్‌కు సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. ఆయన రాజ్యసభ సభ్యత్వానికి అనర్హుడని ప్రకటించిన నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడిగా ఆయనకు లభించవలసిన జీతం, ఇతర భత్యాలు, సదుపాయాలను నిలిపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాలను సవరిస్తూ ఈ తీర్పు చెప్పింది. విమానం, రైలు టిక్కెట్ల వంటి సదుపాయాలను కూడా నిలిపేయాలని స్పష్టం చేసింది. రాజ్యసభ సభ్యత్వానికి శరద్ యాదవ్ అనర్హుడని రాజ్యసభ చైర్మన్ ఎం వెంకయ్య నాయుడు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అనర్హత వేటును సవాల్ చేస్తూ శరద్ యాదవ్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణను త్వరగా పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. వచ్చే నెల 12 వరకు న్యూఢిల్లీలోని అధికారిక బంగళాను శరద్ యాదవ్ ఖాళీ చేయవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు గురువారంనాటి ఆదేశాల్లో పేర్కొంది.

న్యూఢిల్లీలోని అధికారిక నివాసాన్ని ఖాళీ చేయవలసిన అవసరం లేదని ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును జనతా దళ్ (యునైటెడ్) సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ ఆదేశాలిచ్చింది.

# ముంబైని ముంచెత్తిన భారీ వర్షాలు

ముంబై : భారీ వర్షాలతో ముంబై జలమయమైంది. గురువారం ఉదయం నుంచి కుండపోత వర్షాలతో నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో మోకాలిలోతున నీరు నిలిచిపోయింది. ఖర్, సియోన్, వొర్లి ప్రాంతాలు భారీ వర్షాలకు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో నగరంలో జనజీవనం స్థంభించింది. బొంబయి మున్సిపల్ కార్పొరేసన్ తమ అధికారులకు శని, ఆదివారాల్లో సెలవలను రద్దు చేసింది.

గురువారం నుంచి దక్షిణ మహారాష్ట్ర, కర్ణాటక, గోవాల్లో రుతుపవనాల ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ కేంద్రం అంచనాలతో మహారాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. భారీ వర్షాల నేపథ్యంలో జెట్ ఎయిర్‌వేస్‌కు చెందిన లండన్-ముంబై విమానాన్ని గురువారం దారిమళ్లించారు. అధిక వర్షపాతం నమోదవుతున్న ప్రాంతాల ప్రజలు ప్రయాణాలకు దూరంగా ఉండాలని పశ్చిమ రైల్వే ప్రయాణీకులను హెచ్చరించింది.

# గ్రీన్‌కార్డ్ కోసం భారతీయుల ఎదురుచూపులు

వాషింగ్టన్: అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం ఎదురుచూస్తున్న వారిలో భారతీయులే ఎక్కువ మంది. ఈ విషయం యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల ద్వారా వెల్లడైంది. మే 2018 నాటికి సుమారు 3,95,025 మంది విదేశీయులు అమెరికాలో శాశ్వత నివాసమైన గ్రీన్‌కార్డ్ కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో మూడొంతులకు పైగా భారతీయులే ఉన్నారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన సుమారు 3,06,601మంది భారతీయులు గ్రీన్‌కార్డ్ కోసం ఎదురుచూస్తున్నట్లు యూఎస్‌సీఐఎస్ వెల్లడించింది.

భారత్ తర్వాతి స్థానంలో చైనా (67,031) ఉండగా.. మిగతా దేశాల వాళ్లు పదివేలకు పైగా ఉన్నారు. అమెరికా ప్రభుత్వం అనుసరిస్తున్న నిబంధనల ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో ఏ దేశానికీ ఏడు శాతానికి మించి గ్రీన్‌కార్డులు జారీ చేయరాదు. దీని వల్ల భారతీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రీన్‌కార్డ్ కోసం ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తోంది. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న ఎక్కువ మంది భారతీయులు హెచ్-1బీ వీసాల మీద వచ్చిన వాళ్లే ఉన్నారు. ఒక దేశానికి ఏడు శాతం గ్రీన్ కార్డులు మాత్రమే జారీ చేయాలనే నిబంధన వల్ల భారతీయులు శాశ్వత నివాసం కోసం కొన్నేళ్ల పాటు ఎదురుచూడాల్సి వస్తుందనీ... ఈ పరిస్థితిలో మార్పు రావాల్సి ఉందని యూఎస్‌కు చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ట్రంప్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గ్రీన్‌కార్డుల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న విధానంలో మార్పులు చేయాల్సిందిగా కోరుతూ పలువురు భారతీయులు ఇటీవల ఆందోళన చేశారు. GCReforms.org ఇచ్చిన సమాచారం మేరకు భారతీయులు సుమారు 25-92 ఏళ్ల పాటు గ్రీన్ కార్డు కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. దీని వల్ల అక్కడ నివసిస్తున్న భారతీయుల పిల్లల భవిష్యత్ ఇబ్బందుల్లో పడుతుందని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# చేపప్రసాదం పంపిణీ

హైదరాబాద్ : మృగశిర కార్తె సందర్భంగా అస్తమా బాధితులకు బత్తిని సోదరులు అందించే చేప ప్రసాదం పంపిణీకి సర్వం సిద్ధమయింది. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రసాద వితరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. చేపప్రసాదం పంపిణీ శుక్రవారం ఉదయం ప్రారంభమై శనివారం ఉదయం 9 గంటల వరకు కొనసాగనున్నది. ఈ సందర్భంగా మత్స్యశాఖ 1.30 లక్షల కొర్రమీను పిల్లలను అందుబాటులో ఉంచనున్నది. ప్రసాద పంపి ణీకి 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇందులో మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు, ప్రముఖులకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేశారు. తెలంగాణతోపాటు ఏపీ, మహారాష్ట్ర, కర్ణాట క, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి జనం తరలివస్తున్నారు. ఇప్పటికే పలువురు ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు

-ప్రసాద వితరణ కోసం 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. వీటిలో వీఐపీలకు ఒకటి, వృద్ధులు, దివ్యాంగుల సౌల భ్యం కోసం మరో కౌంటర్‌ను కేటాయించారు. -క్యూలైన్లలో ఒత్తిడిని నివారించడంలో భాగంగా టోకెన్ల విధానాన్ని అమలు చేయనున్నారు.

# మురళీధరన్ అందరిలా కాదు : రషీద్ ఖాన్

డెహ్రాడూన్: అఫ్గానిస్థాన్ స్పిన్ సంచలనం రషీద్ ఖాన్ ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటికే ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడిన ఈ యువ ఆటగాడు టోర్నీలో తనదైన ముద్రతో ఆకట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో టోర్నీలో మొత్తం మీద అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో మొదలైన టీ20 సిరీస్‌లోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. ఆడిన రెండు మ్యాచ్‌లలోనూ బంతితో బంగ్లా బ్యాట్స్‌మెన్‌ను ముప్పుతిప్పలు పెడుతూ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఈ క్రమంలో తన మెరుగైన బౌలింగ్ ప్రదర్శనకు శ్రీలంక దిగ్గజం ముత్తయ్య మురళీధరనే ప్రధాన కారణమేనని రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు. చాలామంది కోచ్‌లు బౌలింగ్‌లో మార్పులు చేయమని ప్రతిసారి సూచిస్తుంటారు. కానీ మురళీధరన్ మాత్రం అలాంటి వాటిని పట్టించుకోకుండా పూర్తి స్వేచ్ఛతో ముందుకు సాగమని ప్రోత్సహించారు. ఫామ్‌తో సంబంధం లేకుండా ఆత్మస్థైర్యంతో ఆటను ఆస్వాదించడానికే ప్రాధాన్యతనివ్వమని సూచించారు. ఒక్కోసారి తనకంటే నాలోనే ఎక్కువ నైపుణ్యాలు ఉన్నట్లు.. ప్రశంసించినట్లు రషీద్ ఖాన్ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో మురళీధరన్ సన్‌రైజర్స్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

ఇక భారత్‌తో చరిత్రాత్మక టెస్టు మ్యాచ్ గురించి మాట్లాడుతూ.. భారత్‌లాంటి జట్టుతో టెస్ట్ అరంగ్రేటం చేయడం తమ జట్టుకు గొప్ప అవకాశమని పేర్కొన్నాడు. ఇక ఆట విషయానికొస్తే ఎలాంటి మార్పు ల్లేకుండా ముందుకు సాగాలని నిశ్చయించుకున్నట్లు చెప్పాడు. ఒకవేళ ఎక్కువగా ఆలోచిస్తే.. తడబడే అవకాశం ఉందని, దీంతో అది మ్యాచ్ మొత్తం మీద ప్రభావం చూపుతుందని పేర్కొన్నాడు. టెస్టు ఫార్మాట్‌లో ఎక్కువసేపు మైదానంలో గడిపే అవకాశం ఉంటుందని.. దీంతో మెరుగైన ప్రదర్శన చూపించవచ్చని ఈ యువ బౌలర్ చెప్పుకొచ్చాడు.

# త్వరలో ప్రతీ ఇంటిలో రూ.10వేలు ఆదాయ పథకం

## బాలరేవు నవనిర్మాణ సదస్సులో జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



కొయ్యూరు : ఏజెన్సీలో 11 మండలాలోని అన్ని గిరిజన గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నట్టు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, బాలరేవుల గ్రామంలో నవనిర్మాణ దీక్షలో పాల్గనడానికి విచ్చేసిన ఆయన ముందుగా తహశీల్దార్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గన్నారు. అనంతరం స్థానిక రాజేంద్రపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మందుల సరఫరా, రోగులకు అందుతున్న చికిత్స విధానం, సిబ్బంది పనితీరు, మలేరియా, టిబి వ్యాధిగ్రస్తుల వివరాలు, గర్భిణీలకు అందుతున్న సేవలు తదితరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న జ్ఞానధార కార్యక్రమాన్ని ఆయన సందర్శించి కార్యక్రమం విజయవంతానికి తగు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం కొయ్యూరులోని చెక్‌డ్యాం పనులను పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన పాడేరు ఐటిడిఎ పిఒ రవిపట్టాన్‌శెట్టి, సబ్ కలెక్టర్ డికె. బాలాజీలతో కలిసి బాలరేవులలోని నవనిర్మాణ దీక్షలో ఆయన పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి జన్మించిన నుండి మరణించే వరకు వివిధ స్థాయిలో అవసరమైన అన్ని పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. మొత్తం 25 స్కీంలను ప్రభుత్వం వివిధ స్థాయిల్లో అమలు చేస్తోందని గుర్తు చేశారు. గిరి గ్రామాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధఅభినందనీయమన్నారు. దీనికి ఇంజనీరింగ్, అధికారులు కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, మంచినీరు, అంగన్వాడీ, విద్య, డిఆర్‌డిఎ, హౌసింగ్, విద్యుత్, సోలార్, వ్యవసాయం ఇలా అన్ని రకాలుగా అభివృద్ధిని సాధించేలా ఆయా శాఖల అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో అవసరమైన మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం ఏదో ఒక స్కీంను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా మంచినీటి అవసరాన్ని తీర్చేందుకు ప్రత్యేకంగా వాటర్‌గ్రిడ్ పథకాన్ని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మంచినీరు ఉంటేనే గ్రామాల్లో ఆరోగ్యం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయప్రయాసాలకోర్చి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రన్న బీమా, పెన్షన్ సౌకర్యం, కులదృవీకరణ పత్రాల జారీ, రుణమాఫీ, గిరిపుత్రిక కళ్యాణ పథకం, ఆదరణ, దీపం, హౌసింగ్, ట్రైకార్ రుణాలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న పథకాన్ని ప్రవేశపెడుతోందన్నారు. అదే ప్రతీ ఇంట్లో రూ.10వేల ఆదాయపథకమన్నారు. వ్యవసాయం వలన గానీ, హార్టికల్చర్ వలన గానీ, ఉపాధి పనుల వలన గానీ మార్కెటింగ్ వలన గానీ ఏదో ఒక మార్గం ద్వారా ప్రతీ ఇంట్లోకి ఈ పథకం వలన నెలకు రూ.10వేల ఆదాయం వస్తుందన్నారు. అలాగే త్వరలో అర్హులైన వారందరికీ ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా పట్టాలు పంపిణీకి చర్యలు చేపట్టామని, ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవం రోజున సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పట్టాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. గిరి గ్రామాలకు రోడ్ల నిర్మాణాలకు గాను అటవీశాఖలో వచ్చిన ఆటంకాలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.



ఈ కార్యక్రమంలో టిడిపి నేత ఎంవివి.ప్రసాద్, ఎంపిపిగొలిసింగి సత్యనారాయణ, జెడ్‌పిటిసి గాడి శ్రీరామ్మూర్తి, సర్పంచ్ సూరిబాబు, డిఎంహెచ్ఒ రమేష్, ఏడిఎంహెచ్ఒ కె.లీలాప్రసాద్, డిఎంఒ వై.మణి, మండల ప్రత్యేకాధికారి పార్వతమ్మ, ఎంపిడిఒ ఇమ్మానుయేల్, తహశీల్దార్ రమాదేవి, సిపిడిఒ గౌతమి, హౌసింగ్ జెఇ మల్లిఖార్జున్, ఏటిడబ్ల్యూఒ శ్రీనివాస్, ఎంఇఒ బోడంనాయుడు, మండల ఇంజనీరింగ్ అధికారి బసవేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డిఇ, జెఇ విశ్వతేజ, గిరిజనసంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్ఎంఐశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నేడు అనకాపల్లికి పవన్ కళ్యాణ్



అనకాపల్లి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ శుక్రవారం అనకాపల్లికి విచ్చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యాటనలో భాగంగా, ఆయన శుక్రవారం మాడుగుల నర్సీపట్నం, పాయకరావుపేట, ఎలమంచిలి మీదుగా అనకాపల్లి చెరుకుంటారు. నెహ్రుచౌక్ జంక్షన్‌లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, ఇక్కడ ఏర్పాట్లు చేపట్టారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. భారీగా స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనకాపల్లి నియోజకవర్గంలోనికి ప్రవేశించిన దగ్గర నుండి బైక్ ర్యాలీతో పట్టణంలోకి తీసుకువచ్చేందుకు పవన్‌కళ్యాణ్ అభిమానులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. నెహ్రుచౌక్‌లో జనసేన జెండాలను, ఏర్పాటు చేసారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనసమీకరణకు వచ్చేందుకు తగిన ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

# మలబార్ 2018 యుద్ధ విన్యాసాలకై అమరికా చేరుకున్న భారత నౌకలు





జూన్ 7 నుంచి జరుగుతున్న 22వ ఎడిషన్ మలబార్ 2018 యుద్ధ విన్యాసాలకై బయలుదేరిన భారత నౌకాదళానికి చెందిన నావలు సహ్యాద్రి, శక్తి మరియు కామోర్తా నావలు అమెరికాలోని గామ్‌కు చేరుకున్నాయి. మలబార్-2018లో భాగంగా పలు వృతిపరమైన అంశాలు సాంకేతిక అంశాలతో పాటు మ్యారీటైమ్ (ఎక్సర్‌సైజ్ ) యుద్ధ విన్యాసాల్లో ఈ నావలు పాలుపంచుకోనున్నాయి. రేర్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి మలబార్-2018కి నేతృత్వం వహిస్తున్నారు.

# అలేఖ్య జన్మదినాన సామాజిక వితరణ

- తోటి వారికి సాయపడడమే పరమావధి
- బీద, అనాథ పిల్లలకు పాఠ్యపుస్తకాలు, స్కూల్‌బ్యాగ్‌ల పంపిణీ



విశాఖపట్నం: వెల్ఫేర్ ఛారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ కుమారి మళ్ల అలేఖ్య జన్మదిన వేడుకలు గురువారం ఆశీలుమెట్ట వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ ఎమ్మెల్యే డా.విజయప్రసాద్ మళ్ల, వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మళ్ల అరుణకుమారి దంపతుల సమక్షంలో మళ్ల అలేఖ్య జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ కుమారి మళ్ల అనూషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.విజయప్రసాద్ మళ్ల మాట్లాడుతూ తోటివారికి సహాయం పడటమే పరమావధిగా నమ్మే వెల్ఫేర్ కుటుంబం ప్రతి ఏటా మాదిరిగానే అలేఖ్య పుట్టినరోజు వేడుకలను వెల్ఫేర్ సిబ్బంది, నగరంలోని అనాథ, పేద విద్యార్థులు మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నాదని తెలిపారు. అలేఖ్య పుట్టినరోజు సందర్భంగా నగరంలోని అనాథ, బీద విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు, వారికి అవసరమైన అన్ని రకాల వస్తువులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలేఖ్య పుట్టినరోజు సార్థకం చేసుకునే విధంగా సామాజిక వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనాథ, మానసిక వికలాంగులైన విద్యార్థినీ, విద్యార్థులకు అలేఖ్య చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, ఆహార పొట్లాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ద్వారా నగరంలో, వివిధ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్య తరగతి, అనాథ, వికలాంగుల విద్యార్థిని, విద్యార్థులకు అనేక విధాలుగా ట్రస్టు ద్వారా సహాయం అందిస్తున్నామని తెలియజేశారు. ఈ పుట్టినరోజు సందర్భంగా ప్రజ్వల స్కూలు విద్యార్థులకు తమ వంతు సహాయం అందించామని పేర్కొన్నారు. 160మంది పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, వివిధ రకాల వస్తువులు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ బోర్డు డైరెక్టర్ వింజమూరి సంధ్యావల్లీ, ఏవిఆర్‌కేఎస్.శ్రీనివాసరావు, సీఈఓ ప్రభాకర్‌రావు, పీలా హరిప్రసాద్‌రావు, ప్రజ్వల స్కూల్ ప్రిన్సిపాల్ కెవిఎల్.సుచిత్రారావు, డైరెక్టర్ హరీష్, ట్రస్టు సభ్యులు అజయ్, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నోట్లకు ఓటు వేయడమంటే అవినీతికి లైసెన్స్ ఇవ్వడమే

- ఇది రాజకీయ వ్యభిచారమే
- విద్యార్థి నాయకులు రాజకీయాల్లోకి రావాలి
- మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ



విశాఖపట్నం : నోట్లకు ఓటు వేయడం అంటే అవినీతికి లైసెన్స్ ఇవ్వడమేనంటూ మాజీ ఎంపీ కొణతాల రామకృష్ణ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని చూస్తే గుండె ఆగిపోయే పరిస్థితి నెలకొందని, ఈ ప్రభావం వచ్చే ఏడాది తెలుగు రాష్ట్రాల ఎన్నికలపై కూడా పడే అవకాశం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ రాజకీయ పార్టీ తమ సిద్ధాంతాలు, ప్రజల పట్ల అంకితభావం గల వారిని కాకుండా కేవలం 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టగలిగే వారినే అభ్యర్థులుగా నిలబెడుతున్నాయంటూ రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేయాలంటే బయోడేటా కాకుండా బాలన్స్ షీట్ చూపించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇలా ఓటుకు కోసం నోట్లు పంపిణీ చేసే నేతలు నిజాయితీగా పనిచేస్తారని ఆశించడం ప్రజల పొరపాటే అవుతుందని.. అందుకే 'మార్పు అనేది ప్రజల నుంచే ప్రారంభం కావాలని, అధికార పార్టీలు మారితే ప్రయోజనం ఉండబోదు' అన్న లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ మాటలను రామక ృష్ణ ఉటంకించారు.

**రాజకీయ వ్యభిచారం జరుగుతోంది...**

తెలుగు రాష్ట్రాల్లోని బ్యాంకుల్లో, ఏటీఎంలలో నగదు లభించడం లేదన్న విషయం అందరికీ తెలిసిందేనన్న రామక ృష్ణ.. 'వచ్చే ఎన్నికల్లో ఖర్చు పెట్టడం కోసమే 2 వేల కోట్ల రూపాయలను ఇక్కడున్న రాజకీయ నాయకులు రహస్య స్థావరాలకు తరలించారని' ఒక కేంద్రమంత్రి స్వయంగా చెప్పారంటే రాజకీయ వ్యభిచారం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. డబ్బు సంపాదించడం కోసం అవినీతికి పాల్పడే రాజకీయ నాయకులు ఎంతటి ద్రోహులో.. నోట్లు తీసుకుని ఓటు వేసే ప్రజలు సైతం అంతటి ద్రోహులేనంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

**విద్యార్థి నాయకులే రాజకీయాల్లోకి..**

గతంలో విద్యార్థి నాయకులుగా ఉన్నవారే తదుపరి రాజకీయాల్లో మేటి నాయకులుగా ఎదిగేవారని రామకృష్ణ అన్నారు. దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, సీఎం కేసీఆర్ వంటి వారు ఆవిధంగానే రాజకీయాల్లో ఉన్నత స్థానాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. ధన రాజకీయాలకు వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రజలు పోరాటం చేయలేని పక్షంలో పారిశ్రామిక వేత్తలే రాజకీయ పార్టీలను సొంతం చేసుకునే ప్రమాదం ఉందని రామక ృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాసేవకు కాకుండా అత్యంత లాభదాయకమైన వ్యాపారంగా రాజకీయాలను భావించడం దురదృష్టకరమైన విషయమని రామకృష్ణ విచారం వ్యక్తం చేశారు.

# సంచలన రికార్డు సాధించిన మిథాలీ రాజ్



టీం ఇండియా స్టార్ బ్యాట్స్‌ఉమెన్ మిథాలీ రాజ్ సంచలన రికార్డు సాధించింది. అంతర్జాతీయ టీ-20 మ్యాచుల్లో 2000 పరుగులు చేసిన తొలి మహిళ క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఆసియా కప్ టీ-20లో భాగంగా శ్రీలంకతో జరిగిన మ్యాచుల్లో 23 పరుగులు చేసి మిథాలీ మొత్తం 75 మ్యాచుల్లో ఈ ఫీట్‌ను సాధించింది. ఈ సందర్భంగా ఐసీసీ ట్విట్టర్ వేదికగా మిథాలీకి అభినందనలు తెలిపింది. కాగా ఈ మ్యాచ్‌లో శ్రీలంకపై భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. లంక బ్యాటింగ్‌లో హాసిని పెరీరా(46), యశోదా మెండీస్(27) మినహా మిగితా వారందరు సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమయ్యారు. 108 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. భారత్ బ్యాటింగ్‌లో వేదా కృష్ణమూర్తి(29), హర్మన్‌ప్రీత్ కౌర్(24), మిథాలీ రాజ్(23) పరుగులు చేశారు.

### అండర్-19 జట్టుకి ఎంపికైన అర్జున్ టెండూల్కర్

ముంబై: భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ టీం ఇండియా అండర్-19 జట్టుకి ఎంపికయ్యాడు. వచ్చే నెలలో శ్రీలంక పర్యటనకు వెళ్తున్న భారత జట్టులో అర్జున్‌కి కూడా చోటు దక్కింది.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# ఏజన్సీలో కూంబింగ్ విస్తృతం

## : ఎస్పీ విశాల్ గున్ని



కాకినాడ : అభివృద్ధికి ఆటం కంగా మారిన మావో కార్యకలాపాలను అణచి వేసేందుకు ఏజన్సీలో కూంబింగ్ విస్తృతం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు.గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మవో సానుభూతి పరురాలైన కొవ్వాసి దేవమ్మ(25),మావోకార్యకలాపాల పట్ల విసుగు చెంది పోలీసుల ఎదుట లొంగిపోయారని ఈమె దళ సభ్యురాలుగా పనిచేస్తున్నారని తెలిపారు.2015లో మావో కార్యకలాపాల పట్ల ఆకర్షితురాలై పనిచేసారని ఈమెపై పలుకేసులు ఉన్నాయని తెలిపారు.అలాగే చింతూరు మండలం బోరిగంపు గ్రామానికి చెందిన మిలీషియా కమాండర్ ముచుక లక్ష్మయ్య (24) అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతను 20 కేసులలో నిందితుడని తెలిపారు.అలాగే జనజీవన స్రవంతిలో కలిసే మావోయిస్టులకు జీవనోపాధికల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.గిరిజన యువత సన్మార్గంలో పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎటపాక ఓఎస్డీఅంబురాజన్ , చింతూరు ఓఎస్డీ దిలీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సిబ్బంది ర్యాలీ

కాకినాడ : నవ నిర్మాణ దీక్షలో భాగంగా 'యువతామేలుకో'అంటూ అబ్కారీశాఖ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక డిప్యూటి కమిషనర్ కార్యాలయం నుండి భానుగుడి జంక్షన్ వరకు జరిగిన ర్యాలీలో జిల్లా ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ అరుణ్‌ావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల పట్ల యువత ఆకర్షితులు కాకుండా ఆవగాహన కలిగించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. గంజాయి, సారాయి మొదలగు మాదక ద్రవ్యాల వినియోగం నేరమని వాటిని విడనాడి క్రమ శిక్షణతో మెలగాలని సూచించారు. ఈఅలావాట్లకు బానిసైన వారిని, అక్రమమాదక ద్రవ్యాల వ్యాపారం చేసేవారిని గుర్తించి వారిని మార్చేందుకు అవగాహన కల్పిస్తామని ,వారికి ఉపాధికల్పించడం ప్రధానలక్ష్యంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు.జిల్లా కేంద్రం కాకినాడలోనే కాక జిల్లా అంతటా ఈ అవగాహనా ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు అసిస్టెంట్ కమీషనర్‌లు, సిఐలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ఆద్వర్యంలో

# పదవ తరగతి విద్యార్థినికి ప్రతిభా అవార్డు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం గ్రామపంచాయతీకి ఆద్వర్యంలో ఇటీవల విడుదలైన పదవ తరగతిలో అత్యధిక పాయింట్లు సాధించిన విద్యార్థినికి ప్రతిభా అవార్డును సర్పంచి రాజాల.గంగాభవాని,ఈవో పి.ఆర్.డి లక్ష్మీనారాయణ శెట్టి,సెక్రటరీ రామ్ శ్రీనివాస్ సమక్షంలో ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రదానోపాద్యాయులు నిర్మలకుమారి, అల్లాడ. వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం మరియు తెలుగుదేశం నాయకులు రాజాల. చిట్టిబాబు, మడ్డు. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.








*విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం ముదపాక, రాజయ్య పేట, రాంపురం పంచాయతీలలో జరిగిన ఆరవ రోజు నవ నిర్మాణ దీక్ష కార్యక్రమం లో పాల్గొన్న పెందుర్తి ఎంపిపి రెడ్డి వరలక్ష్మి మరియు రాంపురం సర్పంచ్ మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు, ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ ప్రసన్న వాణి , షేక్ రఫీ ,వెలుగు కొండమ్మ , సత్యా రావు పాల్గొన్నారు*

# పాదయాత్రకు కనీవిని ఎరుగని రీతిలో స్వాగతం

కాకినాడ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈవెంట్ మేనేజర్గా మారారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత పిల్లి సుభాష్ చంద్రబోస్ విమర్శించారు ఆయన గురువారం మాట్లాడుతూ చంద్రబాబు ఇచ్చిన హామీలు ఏఒక్కటినీ నెరవేర్చలేదన్నారు బాబుకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పాపం పండే రోజులు దగ్గర పడ్డాయన్నారు మరోవైపు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ప్రజల నుంచి లభిస్తున్న ఆధారణే అందుకు నిదర్శనమన్నారు నాలుగేళ్లుగా ప్రజలంతా అనేక సమస్యలతో సతమతమవుతూ జగన్మోహన్ రెడ్డికి తమ సమస్యలను చెప్పు కుంటున్నారు అన్నారు.

ఈ నెల 12న తూర్పుగోదావరి జిల్లాలో ప్రవేశించే ప్రజా సంకల్ప యాత్రకు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం పలుకుతామని తెలిపారు వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్ర కంటే వంద రెట్లు ఎక్కువ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయేలా జగన్ ప్రజాసంకల్ప కొనసాగుతుందన్నారు.



## ఆర్టీసిలో సంవత్సర స్టూడెంట్ పాస్: కాకినాడ డిపో మేనేజర్

కాకినాడ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కాకినాడ డిపో ఈ సంవత్సరం నుండి విద్యార్థినీ, విద్యార్థులకు నెలవారీ బస్ పాస్‌సుల స్థానంలో సంవత్సర కాల బస్ పాసులను ఇవ్వడం జరుగుతుందని కాకినాడ డిపో మేనేజర్ పేపకాయల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం డిపోలో విలేకరులతో మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. విద్యార్థుల ప్రతీనెల కౌంటర్ల వద్ద సమయం వృదా కాకుండా సంవత్సర పాసులను పొందాలని తద్వారా విద్యార్థులకు సమయం, సొమ్ము ఆదా అవుతుందన్నారు. అలాగే ప్రయివేటు విద్యాసంస్థలలో బస్సు ఫీజు వేలలలో ఉంటుందని అదే ఆర్టీసిలో వందలలోనే ఉంటుందన్నారు.కావున విద్యార్థులు ,తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు.ధరఖా

స్తుతో పాటు విద్యార్థి ఫోటో దరఖాస్తుపై ప్రధానోపాధ్యాయుని, లేదా కళాశాల ప్రిన్సిపాల్ సంతకం,ఆధార్ కార్డు నకలు, విద్యార్థి ఫొటో అందించాలన్నారు. ఈఅవకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## తెదెపా నీడలో భారీ మట్టి త్రవ్వకాలు - పెండెం



పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మట్టి త్రవ్వకాలు జరగటం వల్ల భూమిలో ఉన్న వనరులు కోల్పోవడమే కాకుండా, రైతులకు ఎంతో నష్టం కలుగుతుందని పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కోఆర్డినేటర్ పెండం దొరబాబు అన్నారు. పిఠాపురం పట్టణంలో గురువారం స్థానిక వైయస్సార్‌సిపి కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ తన కుటుంబసభ్యులతో తాడిపర్తి, వన్నెపూడి, దుర్గాడ, చేబ్రోలు, కొత్తపల్లి, పిఠాపురం, గొల్లప్రోలు మండలంలో భారీ స్థాయిలో మట్టి త్రవ్వకాలు జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు మాత్రం తెదేపా నీడలో ఉండిపోయారన్నారు. ఈ విషయం పై ఉన్నతాధికారులకు, విజిలెన్స్ అధికారులకు చెప్పినా వాళ్ళు వాటిపై ఎటువంటి పరిశీలన చేయ్యకపోవడం విశేషం. ప్రభుత్వం చెరువులు త్రవ్వి రైతులకు చేరుకులానే విధంగా ప్రవేశపెట్టినా వాటికి భిన్నంగా పిఠాపుంర నియోజకవర్గంలో మాత్రం చెరువులో ఉన్న మట్టి ఇటుకబట్టిలకు తరలింపు చేస్తున్నారన్నారు. రైతులకు అందవల్సిన మట్టి పక్కద్రోవ మట్టి లారీ రూ.2 వేలు నుంచి రూ.3 వేలు వరకు మట్టి అమ్మకం కొనసాగుతుందన్నారు. దాదాపు రూ.2కోట్లు మట్టి బయటకు తరలించారన్నారు. అనంతరం వైయస్సార్‌సిపి పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాకు ఈ నెల 12వ తేదీన హజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రెసిడెంట్ బొజ్జా రామయ్య, బత్తుల ప్రకాష్, ముమ్మిడి శ్రీను, ఆనాల సుదర్షన్, ప్రవీణ్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగుల గ్రామ పంచాయితీలో

# నవ నిర్మాణ దీక్ష

మాడుగుల : మాడుగులలో మూడవ రోజు నవనిర్మాణ దీక్ష కార్యక్రమం గ్రామ పంచాయితీ సామాజిక భవనంలో అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ దంగేటి వెంకటలక్ష్మి సూర్యారావు, కార్యదర్శి చదరం రామసత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. మూడవ రోజు రైతులు, రైతు కూలీలు ఉపాధి హామి అన్న అంశంపై చర్చించారు. మాడుగులలో 33 లక్షల రూపాయలు, ఎన్ఆర్‌జిఎస్ పనులు జరుగుతున్నాయని, ఎన్ఆర్‌జిఎస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో తెలిపారు. పనులకు సంబందించి గ్రామ పంచాయితీ తీర్మానాలు లేకుండా జరుగుతున్నాయని కార్యదర్శి ఎన్ఆర్‌జిఎస్ సిబ్బందిని నిలదీసారు. రెవెన్యూ పరంగా రైతులకు రుణ అర్హత కార్డులు తహశీల్దార్ ఆదేశాలతో మంజూరు చేస్తామని విఆర్వో రెల్లి అప్పారావు, తెలిపారు. అలాగే సోషల్ ఆడిట్‌లో మాడుగులలో 16 ఫించన్లు అనర్హులకు ఇస్తున్నట్లు గుర్తించినట్లు, సోషల్ ఆడిట్ డిఆర్పీ టి. వెంకటేష్ ఈ కార్యక్రమంలో వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ఇతర ఫించన్లు వస్తున్నవారికి ఈ ఫించన్లు ఇవ్వడం తప్పుపట్టారు. ఈవిషయాన్ని ఉన్నతధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫించన్లు నిలుపుదల చేస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఆర్‌జిఎస్ డిఆర్పీ ఎం. రాజు, బి. రమేష్, డిఆర్పీ పాపయ్యమ్మ, హస్టల వెల్ఫేర్ ఆఫీసర్ పోతల సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, నవనిర్మాణదీక్ష ముఖ్య మంత్రి సందేశాన్ని ప్రతిజ్ఞ చేసారు.

### *గ్రామీణ ప్రాంతాలలో మత్తు పదార్ధాల అనార్ధలపై అవగాహన కల్పించాలి*

మాడుగుల : నవనీర్మణ దీక్షలో భాగంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు, మత్తు పదార్ధాలపై, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ టి. నాగేశ్వరరావు అవగాహన కల్పించారు. మత్తు పదార్ధాలపై వ్యాసరచనపోటీలు కూడా కళాశాలలో కూడా నిర్వహించారు. గంజాయి, నాటు సార, మద్యం అలాంటి వాటికి అలవాటు పడకుండా, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశనుంచే, మత్తు పదార్ధాలపై, విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. మత్తు పదార్ధాలు సమాజంలో వాటి ప్రభావాలు, తెలుసుకోవాలన్నారు. ఈ వ్యాస రచన పోటీల్లో, జి. మీన, ఎం.గదబూరు మొదటి బహుమతి, పి. లక్ష్మణ, కాశీపురం రెండవ బహుమతి, జి. మోదకొండమ్మ, దేవపురం మూడవ బహుమతి, వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. స్వామిరాజు, ఎం. అప్పారావు, ఎ. నారాయుణరావు, కానిస్టేబుల్స్ దొరబాబు, లోవరాజు, సంతోష్, పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పుపై ఉద్యోగుల హర్షం

యానాం : వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీఉద్యోగుల సమయంలో ప్రమోషన్లు అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానదేనని దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై యానాం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నియమనిబంధనల ప్రకారం ఆర్టికల్ 16(4ఎ) ప్రకారం ఎస్సీ, ఎస్టీఉద్యో గులకు పదోన్నతుల సమయంలో రిజర్వేషన్లను అమలు చేయవలసిందేనని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

కేంద్రం కూడా రిజర్వేషన్లు కొనసాగించ డానికి ఎలాంటి అభ్యంతరాలను అమలు చేయడానికి లేవని స్పష్టం చేసింది.

ఎస్సీ, ఎస్టీఉద్యోగుల ప్రమోషన్ల విషయంలో రిజర్వేషన్ల అమలు నిలుపుదల చేస్తూ తీర్పునివ్వడంతో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీఉద్యోగులు ఆందోళన చేపట్టడం, అలాగే ఈ వ్యవహారంపై ఉద్యోగ సంఘాలు సుప్రీం కోర్టును ఆశ్రయించడం వలన సుప్రీంకోర్టు ఎట్టకేలకు రిజర్వేషన్ల అమలుకు తీర్పు నివ్వడం హర్షించదగ్గదన్నారు పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన, కోర్టును ఆశ్రయించిన ఉద్యోగ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పుట్టిన రోజు వేడుకలకు వచ్చిన

# ప్రజలకు మల్లాడి కృజజ్ఞతలు



యానాం : వర్షాలను సైతం లెక్కచేయ కుండా ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలను జయప్రదం చేసిన ప్రజలందరికీ మల్లాడి అభిమాన సంఘం నాయకుడు, మునిసిపల్ మాజీ మంత్రి చైర్మన్ గిడ్ల చంద్రరావు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టిన రోజును పురస్కరించుకొని జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో భారీ బహిరంగ సభకు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భారీగా తరలివచ్చి అభిమాన నాయకుడు మంత్రి మల్లాడి నాయకులు ఉపన్యాం ముగిసే వరకు ఉండి గజమాలలు, పూల బొకేలు, దుశ్శాలువలు, మెమెంటోలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్న ప్రజలందరికీ చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి మల్లాడి ఏ కార్యక్రమం తలపెట్టినా ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాల వల్లనే సభలు విజయవంత మౌతున్నాయని రుజువైంద న్నారు.

ఈ సభకు విచ్చే సిన ప్రముఖ నాయకులకు, స్థానికులకు, అతిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

# 10న వ్యాసరచన పోటీలు



విజయనగరం : ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయ నగరం పట్టణశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉదయం 9 గంటలకు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జీవితవిశేషాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించనున్నామని సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ అన్నారు. గురువారం కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతిని పురస్కరించుకుని పోటీలను నిర్వహిస్తున్నామని, మొదటి మూడు స్థానాలలో నిలిచిన వారికి బహుమతులను గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు చేతులమీదుగా అందచేస్తామని, పూర్తి వివరాలకు 9490462262 నంబరును సంప్రదించాలని అన్నారు. ఈ సమావేశంలో తొలుత జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వెన్నేటి శ్రీసూర్యనారాయణమూర్తి సంబంధిత ఆహ్వాన ప్రతులను, దుగ్గిరాల జీవిత విశేషాలపై సంఘం ప్రచురించిన కరపత్రాలను ఆవిష్కరించి విద్యార్థులకు పంపిణీ చేసారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్రీనివాస్, ఎస్ హెచ్ నారాయణరావు, అప్పలనాయుడు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టండి ...లోక్‌సత్తా వినతి




విజయనగరం : పట్టణ పరిధిలో పర్యావరణం నానాటికి దెబ్బతింటున్నాదని వెంటనే పాంలస్టిక్ వాడకాన్ని నిషేదించాలని లోక్‌సత్తా పార్టీ నియోజక వర్గ ఈధ్యక్షులు అల్లశెట్టి నాగభూషణం, పట్టణ అధ్యక్షులు మొల్లేటి చిన్నారావు నాయుడు మున్సిపల్ కమీషనర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గురువారం ఆయన చాంబర్‌లో కలిసిన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా వారిని మొక్కలు ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల ప్రమాదం గ్రహించిన యుఎన్ఓ 2018 ప్రపంచ పర్యావరణ దినోత్సవాలని పురస్కరించుకుని "బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్" నినాదం ఇచ్చిందని అన్నారు. బొబ్బిలి మున్సిపాలిటీ తప్పించి మిగతా అన్ని ప్రాంతాల్లోజడలు విప్పిన ప్లాస్టిక్ భూతం వలన మూగ జీవాలు మృత్యువత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే విచ్చలవిడిగా పందులు, పశువులు, కుక్కలు తిరుగుతున్నాయని తెలిపారు. ప్రత్యేక దృష్టి సారించి ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేయాలని కోరారు.కమీనర్‌ను కలిసిన వారిలో పార్టీ నాయకులు తాత్రాజు రాజారావు, ఆదీశ్వరరావు, శిమ్మశ్రీను, పెంటబాబు, లక్ష్మణరావు, నాయుడు తదితరులు ఉన్నారు.

# కరడుగట్టిన మిలీషియా కమాండర్ అరెస్ట్

కాకినాడ : తూర్పు మన్యంలో కరడుగట్టిన మిలీషియా దలకమండర్ మచ్చిక లక్ష్మయ్యను గురువారం తూర్పుగోదావరి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు.

శబరి దళంలో చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్న లక్ష్మయ్య నాలుగు హత్యల కేసులతో పాటు 20 కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు చింతూరు మండలానికి చెందిన 2ఏళ్ల లక్ష్మయ్య నాలుగేళ్లుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవాడు మరోవైపు కొవ్వాసి దేవమ్మా అనే మావోయిస్టు దళ సభ్యురాలు జిల్లా పోలీసులకు లొంగిపోయింది జిల్లా సరిహద్దుల్లోని చత్తీస్ ఘడ్ సుకుమా జిల్లాలో దేవమ్మా మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొంటునట్లు ఎస్పీ విశాల్ గున్నీ తెలిపారు.